నేటి సమాజానికి మహాప్రస్థానం గీతాలు సజీవ సాక్ష్యం -2లో

విశాలాంధ్ర

- జిల్లా టీడీపీ అధ్యక్ష పీఠం ఎవరిని వరించెనో
- 15 మంది ఆశావహులు
- కుదరని ఏకాభిప్రాయం
- త్రిసభ్యకమిటీ ప్రయత్నాలు విఫలం
- చంద్రబాబు ఆశీస్సులే తరువాయి

కుర్చీ కోసం కుస్తీ..!

విశాలాంధ్ర-వెదురుకుప్పం: చిత్తూరు పార్లమెంటు అధ్యక్ష పీఠం ఎవరిని వరిస్తుందో మరో రెండ్రోజుల్లో తేలనుంది.ముఖ్యమంత్రి చంద్రబాబు సొంత జిల్లాలో జిల్లా అధ్యక్ష పదవి నియామకం పార్టీ అధిష్టానంకు తలనొప్పిగా మారిందని చెప్పొచ్చు.ఏకంగా 15 మంది కీలకమైన నేతలు ఆశావహులు గా వున్నారు.అందులో కమ్మసాజిక వర్గం వారే ఎక్కువ మంది పోటీ పడుతున్న పరిస్థితి. అధ్యక్ష పదవి నియామకం కోసం పార్టీ అధిష్టానం మంత్రి బిసి జనార్ధన్, ఎమ్మెల్సీ ఆలపాటి రాజేంద్ర ప్రసాద్, కార్పొరేషన్ చైర్మన్ పిల్లి మాణిక్యాలరావు లతో త్రిసభ్యకమిటీ ఏర్పాటు చేసింది. ఎంపిక ప్రక్రియ వారం రోజుల క్రితం చిత్తూరులో జరిగింది. కాగా పదవి కోసం చిత్తూరు నుంచి వసంతకుమార్, కాజూరు బాలాజీ, జీడి నెల్లూరు నుంచి భీమినేని చిట్టిబాబు నాయుడు, పూతలపట్టు నియోజకవర్గం లో జయప్రకాష్ నాయుడు,మహాదేవ సందీప్ లు ఆశిస్తున్నారు.అలాగే నగిరి నుంచి విజయ్ బాబు,ఎస్సి సామాజికవర్గం నుంచి సప్తగిరి ప్రసాద్, చంద్రగిరి నుంచి వీరబెల్లి హేమాంబధర, మరికొందరు ఆశావహుల్లో వున్నారు. ఆశావహుల్లో ఒకరు గా ఉన్న చిత్తూరుకు చెందిన చంద్ర ప్రకాష్ జిల్లా పరిషత్ చైర్మన్ పదవి ఆశిస్తున్నట్లు సమాచారం. ప్రస్తుతం అధ్యక్ష పదవిలో ఉన్న సీఆర్ రాజన్ రాష్ట్ర వన్నెకుల క్షత్రియ కార్పొరేషన్ చైర్మన్ గా కొనసాగుతున్న నేపథ్యం లో రెండు పదవులు ఉన్న క్రమంలో మరోసారి అధ్యక్షుడుగా కొనసాగడం కుదరదని ఆశావహులు వివరించినట్లు తెలిసింది. జిల్లా అధ్యక్ష పదవి కీలకం కావడం అంటే అజమాయిషీ చేసే అధికారం ఉంటుందని భావించి నేనా నువ్వా అనే చందంగా పోటీ ఉంది. అయితే కమ్మ సామాజిక వర్గం నేతలు ఆశావహుల్లో అధిక సంఖ్యలో వున్నారు. అధ్యక్ష పదవి కోసం కీలకమైన నేతలు గట్టి పోటీ ఉండడంతో ఏకాభిప్రాయం కుదరకపోవడంతో ఆశావహుల జాబితా అధిష్టానికి పంపి కమిటీ చేతులు దులుపుకోవాల్సిన పరిస్థితి నెలకొంది. అయితే అప్పటి నుంచి ఎవరికి వారు కుర్చీ కోసం లాబీయింగ్ లతో బిజీ అయిపోయారని పార్టీ నేతలు అంటున్నారు. దీంతో రేపో మాపో అధిష్టానం ప్రకటన చేయబోతున్న తరుణంలో ఉత్కంఠ పరిస్థితులు చోటుచేసుకుంటున్న పరిస్థితి. పార్టీ అధిష్టానం నిర్ణయంతో అధ్యక్ష పీఠం ఎవరిని వరిస్తుందో వేచిచూడాల్సిందే.

యువతకు గ్రంథాలయాలు ఎంతో అవసరం

గ్రంథాలయాలతో విద్యార్థుల్లో నైపుణ్యం పెంపొందుతుంది: రాష్ట్ర డైరెక్టర్ కృష్ణమోహన్

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: పట్టణంలోని గ్రేడ్ వన్ గ్రంథాలయాన్ని రాష్ట్ర పౌర గ్రంథాలయ శాఖ డైరెక్టర్ కృష్ణమోహన్, చిత్తూరుజిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి ఆర్‌విఆర్‌ఎస్ఎస్ శర్మ గ్రంథాలయాన్ని పరిశీలించారు. గ్రంథాలయంలోని పాఠకులతో మాట్లాడుతూ ఈ గ్రంథాలయంలో ఏవిధంగా పాఠకులకు సేవలు అందుతున్నాయో అడిగి తెలుసుకున్నారు, అనంతరం గ్రంథాలయాన్ని పరిశీలించారు. చదవడం మాకు ఇష్టం క్విజ్ కాంటీషన్లో పాల్గొన్న విద్యార్థులకు బహుమతులను అందజేశారు. గ్రంథాలయ అధికారిని లావణ్య రాష్ట్ర పౌర -2లో

ఘనంగా తిరుమల నంబి అవతార మహోత్సవాలు

విశాలాంధ్ర-తిరుమల కల్చరల్: ప్రముఖ వైష్ణవా చార్యులు శ్రీ తిరుమల నంబి 1052వ అవతార మహోత్సవాన్ని ఆదివారం తిరుమలలోని దక్షిణ మాడ వీధిలో గల శ్రీ తిరుమల నంబి ఆలయంలో ఘనం గా నిర్వహించారు. ఇందు లో భాగంగా శ్రీ తిరుమల నంబి ఆలయంలో 16 మంది ప్రముఖ పండితులు శ్రీ తిరుమల నంబి జీవిత చరిత్రపై ఉపన్యసించారు. భగవద్రామానుజుల వారికి స్వయాన మేనమామ, గురుతుల్యులు, శ్రీవారి భక్తాగ్రేసరులలో ఒకరైన శ్రీ తిరుమలనంబి శ్రీ వేంకటేశ్వరస్వామివారికి తీర్థ కైంకర్యం ప్రారంభించారని పేర్కొన్నారు. ఆచార్య పురుషుడిగా ప్రసిద్ధిగాంచిన శ్రీ తిరుమలనంబి శ్రీవేంకటేశ్వరస్వామివారి అభిషేకానికి సంబంధించిన పవిత్రజలాలను తీసుకొచ్చి విశేష సేవ చేశారని తెలిపారు. ఈ కార్యక్రమంలో హిందూ ధార్మిక ప్రాజెక్టుల ప్రోగ్రాం అధికారి రాజగోపాల్, ఇతర పండితులు, అర్చకులు, టీటీడీ అధికారులు పాల్గొన్నారు.

ఎంతో అవసరం

(మొదటి పేజీ తరువాయి) గ్రంథాలయ శాఖ సంచాలకులు కృష్ణమోహన్ కి స్వామి అమ్మవార్ల చిత్రపటాన్ని అందజేశారు. రాష్ట్ర పౌర గ్రంథాలయ శాఖ డైరెక్టర్ కృష్ణమోహన్ మాట్లాడుతూ విద్యార్థులు నైపుణ్యాన్ని పెంచేందుకు యువతలో వారికి సంబంధించిన కాంపిటీషన్ పరీక్షల్లో విజయం సాధించేందుకు రాష్ట్ర ప్రభుత్వం గ్రంథాలయాలలో అనేక ఏర్పాటు చేసి వాళ్లకు సంబంధించిన పుస్తకాలు ఈ గ్రంథాలయంలో పొందుపరుస్తుందని, ఈ పుస్తకాలను చదవడం వల్ల విద్యార్థుల్లో యువతలో నైపుణ్యాన్ని పెంచి వారి ఎదుగుదలకు ఎంతో దోహదపడుతుందని తెలియజేశారు, ప్రతి ఆదివారం విద్యార్థులు గ్రంథాలయాన్ని సందర్శించి, గ్రంథాలయంలోని పుస్తకాలు చదవడం వల్లవారికి వారి నైపుణ్యాన్ని పెంపొందించే విధంగా గ్రంథాలయ అధికారులు ఎప్పటికప్పుడు కార్యాచరణ చేపడుతున్నారని తెలియజేశారు. రాష్ట్రంలోని యువత గ్రంథాలయంలో చదివి అనేకమంది పోలీస్ రిక్రూట్మెంట్లో 300 మంది ఉద్యోగాలు సంపాదించారని అదేవిధంగా మొన్న జరిగిన డీఎస్సీ పరీక్షల్లో ఇదే గ్రంథాలయంలో చదివి అనేకమంది ఉద్యోగాలు సంపాదించారని ఆనందం వ్యక్తం చేశారు. జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి మాట్లాడుతూ ప్రతి ఒక్కరికి అందుబాటులో గ్రంథాలయం ఉంటుందని ప్రతి ఒక్కరు గ్రంథాలయానికి వచ్చి విజ్ఞానాన్ని పెంచుకోవాల్సిందిగా ఆయన పాఠకులను కోరారు.

నేటి సమాజానికి మహాప్రస్థానం గీతాలు సజీవ సాక్ష్యం

శ్రీ శ్రీ 75 ఏళ్ల మహాప్రస్థానం పై చర్చాగోష్టి

విశాలాంధ్ర-తిరుపతి: ఆధునిక తెలుగు సాహిత్యంలోఈ శతాబ్దం నాది అన్న శ్రీరంగం శ్రీనివాసరావు మహాప్రస్థానం పుస్తకం రాసి 75 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా ఆంధ్రప్రదేశ్ అభ్యుదయ రచయితల సంఘం మరియు ప్రజానాట్య మండలి సంయుక్త ఆధ్వర్యంలో తిరుపతి నగరంలోని బైరాగిపట్టెడలో గల గంధమనేని శివయ్య భవనంలో గ్రంథాలయంలో అధ్యక్ష, కార్యదర్శులు యువశ్రీ మురళి, నెమిలేటి కిట్టన్న నిర్వహణలో కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా అరసం రాష్ట్ర నాయకులు సాకం నాగరాజ హాజరై నేటి సమాజ స్థితిగతులను గురించి శ్రీ శ్రీ ఆనాడే అక్షరరూపం ఇచ్చారని, చైతన్యవంతమైన సమాజాన్ని చూడాలని రచనలు చేశారని కొనియాడారు. సమావేశానికి తిరుపతి జిల్లా రచయితల సంఘం ప్రధాన కార్యదర్శి మన్నవ గంగాధర ప్రసాద్, ఈతరం కవితా వేదిక అధ్యక్షులు తోట వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఆధునిక సమాజంలో శ్రీశ్రీ గీతాలు ఎందరినో ప్రభావితం చేశాయని ఆయన కోరుకున్న సమాజాన్ని నిర్మించుకోవాలన్నారు. ప్రజానాట్య మండలి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిన్నం పెంచలయ్య మాట్లాడుతూ శ్రమైక జీవన సౌందర్యాన్ని శ్రీశ్రీ రచనల్లో రాశారని, నవసమాజ నిర్మాణాన్ని కాంక్షించిన అభ్యుదయ కవి శ్రీ శ్రీ అని తెలిపారు. ముందుగా ఆదివారం అభ్యుదయ కవి ఆరుద్ర శతజయంతి సందర్భంగా వారిని స్మరించుకోవడంలో భాగంగా వారి రచనలపై పరిశోధక విద్యార్థి గరికపాటి రమేష్ బాబు విశ్లేషించారు. ఈ కార్యక్రమంలో వేమన విజ్ఞాన వేదిక అధ్యక్షులు మల్లారపు నాగార్జున, పేరూరు బాలసుబ్రమణ్యం, నడ్డి నారాయణ, విశ్వనాథ్ రెడ్డి, గాయకులు కడివేటి మునిరత్నం, రెడ్డి ప్రసాద్, ప్రజానాట్య మండలి ప్రజానాట్య మండలి జిల్లా కార్యదర్శి నాగరాజు, గుర్రప్ప, శ్రీనివాసులు, ఉదయ్ కుమార్ ఏడుకొండలయ్య, కమ్యూనిస్టు పార్టీ నాయకులు రామానాయుడు, మురళి, రాధాకృష్ణ, జనార్ధన్, వెంకటరమణ, మోహన్ రాజు, సుబ్రమణ్యం, లక్ష్మి, గుప్తా, గురవయ్య, ఏ.ఐ.ఎస్.ఎఫ్. విద్యార్థులు విశ్వనాథ్, చలపతి, హరికృష్ణ, ఓం రాజు, వినయ్, విష్ణు, అభ్యుదయ వేదిక రాష్ట్ర అధ్యక్షులు వెంకటరమణ, జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు గురవయ్య, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

క్యాన్సర్ నిర్ధారణ శిబిరంలో 380 మందికి పరీక్షలు

విశాలాంధ్ర-రామకుప్పం: మండల కేంద్రం లోని ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆదివారం నిర్వహించిన ఉచిత క్యాన్సర్ పరీక్షా శిబిరంలో సుమారు 380 మందికి పరీక్షలు నిర్వహించి వారిలో 30 మందికి రెఫరెన్స్ చేయడం జరిగిందని బసవతారకం ఇండో అమెరికన్ క్యాన్సర్ అండ్ రీసెర్చ్ సెంటర్ మెడికల్ ఆనకాలజిస్ట్ సీనియర్ వైద్యాధికారి రామకృష్ణయ్య పేర్కొన్నారు ఆదివారం ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆవరణలో ఎన్టీఆర్ ట్రస్ట్ ద్వారా బసవతారకం క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించారు అనంతరం ఆయన మాట్లాడుతూ మండల పరిధిలోని ప్రజలకు క్యాన్సర్ వ్యాధి పై అవగాహన కల్పించారు క్యాన్సర్ వ్యాధి పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు ఎటువంటి అనుమానం ఉంటే వెంటనే నిర్ధారణ పరీక్షలు చేయించుకోవాలని వ్యాధి లక్షణాలు కనిపిస్తే వెంటనే అవసరమైన పరీక్షలు చేయించుకుని మొదటి దశలోనే గుర్తించి చికిత్సలు చేయించుకుటే త్వరగా నయం చేయడానికి ఆస్కారం ఉందని ఆయన తెలిపారు కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు ఆనంద రెడ్డి, మాజీ మండల అధ్యక్షులు ఆంజనేయ రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ భార్గవి చిన్నికృష్ణ, నియోజకవర్గ రైతు సంఘం అధ్యక్షులు చలపతి, రెస్కో వైస్ చైర్మన్ విశ్వనాథ్, మాజీ సర్పంచులు సీతాపతి, మహ్మద్ రఫీ, రామకృష్ణప్ప, ఐ టీడీపీ మండల అధ్యక్షుడు సురేష్, శంకరప్ప సుబ్రి, బాలు, మంజునాథ్, మరియు బసవతారకం రీసెర్చ్ సెంటర్ వైద్యులు రవి శంకర్, ప్రభాకర్, శ్రావణ కుమారి, ప్రవల్లిక, రేణుక, కృష్ణప్రసాద్, మరియు పీఆర్వో లక్ష్మణ్ మరియు సిబ్బంది పాల్గొన్నారు

ఘనంగా వినాయక విగ్రహాల నిమజ్జనం

విశాలాంధ్ర-రొంపిచెర్ల: వినాయక చవితి పండగలో భాగంగా మండలంలో పలు గ్రామాల్లో ఏర్పాటు చేసిన వినాయక స్వామి విగ్రహాలను బ్యాండ్ మేళాలతో ఊరేగించి చెరువులో ఆదివారం నిమజ్జనం చేశారు. ఈ సందర్భంగా ప్రజలు, మహిళలు, యువతీ, యువకుల రంగులు చల్లుకుంటూ కేరింతలు కొడుతూ సంబరాలు చేశారు. బాణా సంచాలు కాల్చి పురవీధులలో ఊరేగించారు. బజారు వీధి, బలిజ వీధి, పాలెం వీధి, శ్రీరాములు గుడి వీధి, ముత్యాలమ్మ గుడి వీధి, రామచంద్రాపురం కాలనీ, గానుగచింత గ్రామాల్లోని విగ్రహాలను నిమర్జనం చేశారు. భక్తులు విగ్రహాల వద్ద టెంకాయలు కొట్టి మక్కులు తీర్చుకున్నారు. గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు భక్తులకు ప్రసాదాలు పంపిణీ చేశారు.

బంగారు చిన్న శేషవాహనంపై విహరించిన గణనాథుడు

స్వాతంత్ర్య పోరాటంలో సర్దార్ గౌతు లచ్చన్న పోరాటం అమోఘం

చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని

విశాలాంధ్ర-పాకాల: భారత దేశ స్వాతంత్ర పోరాటంలో సర్దార్ గౌతు లచ్చన్న పోరాటం అమోఘమని చంద్రగిరి శాసనసభ్యులు పులివర్తి నాని పేర్కొన్నారు ఆదివారం పాకాల మండలంలోని పెద్ద రామాపురం గ్రామపంచాయతీ చిగరపల్లెలో స్వాతంత్ర సమరయోధుడు సర్దార్ గౌతు లచ్చన్న విగ్రహాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి మాజీ మంత్రి గౌతు శ్యాంసుందర్ శివాజీ, పులివర్తి నాని ముఖ్య అతిదులుగా పాల్గొన్నారు. వీరిరువురు కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి స్వర్గీయ సర్దార్ గౌతు లచ్చన్న విగ్రహాన్ని ఆవిష్కరించారు. అనంతరం పూలమాలవేసి గౌతు లచ్చన్నకు ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా పులివర్తి నాని మాట్లాడుతూ స్వాతంత్ర సమరయోధుడు స్వర్గీయ సర్దార్ గౌతు లచ్చన్న శ్రీకాకుళం జిల్లా బారువ గ్రామంలో జన్మించారని, ఊహ తెలిసినప్పటి నుండి అమితమైన దేశభక్తి కలవాడని, ఆయన యువకుడిగా ఉన్నప్పుడు స్వాతంత్ర పోరాటంలో చురుగ్గా పాల్గొన్నాడన్నారు. దానిని దృష్టిలో ఉంచుకొని స్వాతంత్ర సమరయోధుడు సర్దార్ వల్లభాయ్ పటేల్ తర్వాత 'సర్దార్' అనే బిరుదు పొందిన ఏకైక వ్యక్తి స్వర్గీయ గౌతు లచ్చన్న అని తెలిపారు. చిన్న వయస్సులోనే ఉప్పు సత్యాగ్రహం, క్విట్ ఇండియా వంటి అనేక పోరాటాల్లో చురుకుగా పాల్గొని అనేక సార్లు జైలు జీవితం కూడా గడిపాడన్నారు.స్వాతంత్ర్యం తరువాత లచ్చన్న తనపోరాటాన్ని సామాజిక న్యాయం వైపు మళ్లించి ఆచార్య ఎన్.జి. రంగా శిష్యుడిగా రైతు ఉద్యమాలలో కీలకంగా వ్యవహరించారని,అలాగే ఇండియన్ ట్రేడ్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడిగా కార్మికుల హక్కుల కోసం పోరాడారన్నారు. అంటరానితనం, సామాజిక వివక్షకు వ్యతిరేకంగా హరిజన, గిరిజన రక్షణ యాత్రలు నిర్వహించి అణగారిన వర్గాల అభ్యున్నతికి కృషి చేశారని చెప్పారు. అలాగే బీసీలకు రాజకీయ ప్రాతినిధ్యం లభించేలా ఎన్నో ఉద్యమాలు చేసిన.లచ్చన్న సోంపేట నియోజకవర్గం నుండి 6 సార్లు ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారన్నారు. లచ్చన్న తన రాజకీయ జీవితంలో అధికారంలో ఉన్నా.... ప్రతిపక్షంలో ఉన్నా ఎన్నడూ పదవుల కోసం ఆశపడలేదని, ప్రజలే నా కుటుంబం అనే నినాదంతో ప్రజల కోసం జీవించిన వ్యక్తి లచ్చన్న అని కొనియాడారు. సర్దార్ గౌతు లచ్చన్న విగ్రహావిష్కరణలో పాల్గొనడం తనకెంతో ఆనందాన్ని కలిగించిందని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో కూటమి ప్రభుత్వం నాయకులు, కార్యకర్తలు, గౌడ సంఘం నాయకులు, మహిళలు పాల్గొన్నారు.

మెగా వైద్య శిబిరానికి విశేష స్పందన

విశాలాంధ్ర-రేణిగుంట: రేణిగుంట పట్టణంలోని ఆర్ సి ఎం చర్చ్ ఆధ్వర్యంలో ఇన్ఫాంట్ జీసస్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో ఆదివారం నారాయణాద్రి హాస్పిటల్, వాసన్ కంటి ఆసుపత్రి సంయుక్త సహకారంతో వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ మెగా వైద్య శిబిరానికి ప్రజల నుండి విశేష స్పందన వచ్చిందని తెలిపారు. నారాయణాద్రి హాస్పిటల్ నుంచి వచ్చిన వైద్య బృందం బిపి, షుగర్, జనరల్ వ్యాధులకు పరీక్షలు నిర్వహించి మందులను పంపిణీ చేశారు. వాసన్ హై కేర్ హాస్పిటల్ వైద్యులు కంటి పరీక్షలు నిర్వహించి మందులను పంపిణీ చేశారు. ప్రముఖ హాస్పిటల్స్ వారు సహకరించి వైద్య బృందాన్ని పంపడం చాలా ఆనందంగా ఉందని తెలియజేశారు. వైద్య శిబిరానికి సహకరించిన ఫాదర్ సుసైనాథన్, ఫాదర్ సైమన్ కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జూలియన్ రాజు, ప్రేమ్ కుమార్, జయరాజ్ ప్రభు పాల్గొన్నారు.

శరవేగముగా అక్కదేవతల పచ్చ కార్యక్రమం పనులు

విశాలాంధ్ర-సోమల: సోమల మండలం 81 ఉప్పరపల్లి గ్రామంలోని గట్టు వారి పల్లె లో వెలసిన శ్రీ అక్కదేవతల గుడి నందు పచ్చ కార్యక్రమం శుక్రవారం మరియు శనివారం జరుగుతుంది. కావున ఈ కార్యక్రమం కోసం ముందుగా పనులు చేస్తున్నారు. ఇక్కడ వెలిసిన అక్కదేవతలు గుడి చాలా పురాతనమైనది మరియు పవిత్రమైనది ఇక్కడ వచ్చు భక్తులు చాలా భక్తిశ్రద్ధలతో అక్కదేవతలను కొలుస్తారు. భక్తులు తమ కోర్కెలు తీర్చడం కోసం అక్కదేవతలకి మట్టి గుర్రాలుతో పూజలు చేస్తారు. ఈ కార్యక్రమంలో గట్టువారిపల్లి ప్రజలు పాల్గొన్నారు.

డయల్ యువర్ కమిషనర్ రద్దు

విశాలాంధ్ర-తిరుపతి: ప్రతి సోమవారం నగరపాలక సంస్థ కార్యాలయంలో నిర్వహించే ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. తిరుపతి నగరపాలక సంస్థ కార్యాలయంలో సెప్టెంబర్ 01 వ తేది సోమవారం ఉదయం 10 గంటల నుండి 2 గంటల వరకు ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహించనున్నారు. వినాయక నిమజ్జన కార్యక్రమం లో అధికారులు ఉండడం వలన డయల్ యువర్ కమిషనర్ రద్దు చేశామని తెలిపారు. ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాల్సిందిగా తిరుపతి ప్రజలకు కమిషనర్ ఎన్.మౌర్య తెలియజేశారు. గమనిక: అర్జీదారులు వినతిపత్రంతో పాటు ఆధార్ కార్డు జతపరిచి, పనిచేయు ఫోన్ నంబర్లను పొందుపరచాలని కమిషనర్ తెలిపారు.

రేపు చిత్తూరులో జాబ్ మేళా

విశాలాంధ్ర-చిత్తూరు: జిల్లా కేంద్రమైన చిత్తూరు నగరంలోని కాలేజీలో మంగళవారం జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ జీవనజ్యోతి తెలిపారు. ఈ జాబ్ మేళాలో 11 కంపెనీలు పాల్గొంటాయని సుమారు 300 ఉద్యోగాలను భర్తీ చేయడం జరుగుతుందని పేర్కొన్నారు. పదవ తరగతి పాసై డిగ్రీ ఆపై విద్యా అర్హత ఉన్న అభ్యర్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని పేర్కొన్నారు. 18 సంవత్సరాల నుండి 35 సంవత్సరాలు వయస్సు కలిగిన యువతీ యువకులు ఈ మేళాలో పాల్గొనవచ్చునని తెలిపారు.

సీఎం చంద్రబాబుతోనే రాష్ట్ర అభివృద్ధి

జిల్లా బిసి సంఘ కార్యదర్శి రాధాకృష్ణ యాదవ్

విశాలాంధ్ర-కార్వేటినగరం: రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుతోని రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని జిల్లా బీసీ సంఘ కార్యదర్శి వై రాధాకృష్ణ యాదవ్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆదివారం ఆయన మాట్లాడుతూ గత ఎన్నికలలో ఇచ్చిన హామీలన్నీ నెరవేరుస్తూ ఉన్నారని, రాష్ట్ర ప్రజలంతా కూడా ఆయన వైపై చూస్తున్నారని అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 16,347 ఉపాధ్యాయ పోస్టులను డీఎస్సీ ద్వారా భర్తీ చేయనున్నట్లు ఇది ఒక రికార్డు అన్నారు. అదేవిధంగా ప్రతి ఇంటికి ఉచితంగా సబ్సిడీ గ్యాస్, రైతులకు అన్నదాత సుఖీభవ, తల్లికి వందనం ప్రతి ఇంటిలో అందరి విద్యార్థిలకి 15000 అకౌంట్‌లో వేయడం ఓ వరమన్నారు, అదేవిధంగా శ్రీ శక్తి పదం కింద మహిళలకు ఉచితంగా ప్రయాణం పార్టీ చేయడం మహిళల్లో సంతోషాన్ని పెంచిందన్నారు. 14 నెలల్లోని అమలు చేయడం ఓ చరిత్ర సృష్టించడం అని చెప్పవచ్చును. పేదలకు అన్న క్యాంటీన్లు హంద్రీనీవా నీళ్లను కోపానికి తెప్పించడం సంతోషదాయకమన్నారు. ఇంత అభివృద్ధి జరుగుతుందని అటు పోలవరం రాష్ట్ర రాజధాని పరుగులు తీస్తుంది అన్నారు. రాష్ట్ర ప్రజలంతా కూటమి ప్రభుత్వ వైపే ఉన్నారని పేర్కొన్నారు.

సింగర్ రాముని సన్మానించిన మోదుగుల పార్థసారథి

విశాలాంధ్ర-సూళ్లూరు పేట: ప్రముఖ సినీ నేపద్ధ గాయకులుము జూనియర్ బాలసుబ్రమణ్యంగా పేరుగాంచిన సింగర్, రామును సిపిఐ సీనియర్ నాయకులు మోదుగుల పార్థసారథి ఆదివారం అమెరికన్ ఐ హాస్పిటల్ నందు శాలువా, పూలమాలతో ఘనంగా సత్కరించారు. వీరితోపాటు బాలయ్యకు రచయిత మోదుగుల పార్థసారథి రాసిన పాటల పుస్తకాలు అందించారు. ఈ పాటలను ప్రజలోకి తీసుకొని వెళ్లడానికి అభిప్రాయ పడ్డారు రాము, రామచంద్ర ద్రయ్యకి బాలయ్యకి, మోదుగుల పార్థసారధి, మోదుగుల విజయ్ కుమార్, డా. కల్యాంచక్రవర్తి సన్మానించినందుకు ఆనందం వ్యక్తం చేశారు. రాము సింగర్, రామచంద్రయ్య, బాలయ్య అమెరికన్ లెసర్ కంటి ఆసుపత్రిని సందర్శించారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి స్టాఫ్, సుబ్బరాజు సూపెర్వైసోర్, ప్రభుద్, జ్వితేస్ తదితరులు పాల్గొన్నారు.

వినాయకునికి నృత్యార్చన

విశాలాంధ్ర-గంగవరం: మండల కేంద్రం లోని సాయి గార్డెన్ సిటీకి చెందిన వినాయకునికి సాంప్రదాయ పద్ధతిలో పూజలు నిర్వహిస్తున్నారు. ఎలాంటి డీజేలు, టపాసులు, అశ్లీల నృత్యాలు, డ్రమ్ములు లాంటివి లేకుండా సాంప్రదాయ నృత్యాలతో అర్చించడం ఇక్కడ ప్రత్యేకత. లాస్య,నమశ్వి, కార్తీక, నేహ, కిరణ్య, టాస్వి, తనీషా, మనీషా, మోక్ష, చార్విక దర్శిక మొదలైన పిల్లలు చేసిన శాస్త్రీయ నృత్యాలు చూపరులను కట్టిపడేశాయి. వీరందరికీ నిర్వాహకులు బహుమతులు అందించారు.

జాతీయ క్రీడా దినోత్సవం సందర్భంగా

ఈఎస్ఐసీ ఎస్ఆర్ఓ తిరుపతిలో క్రీడలు

విశాలాంధ్ర-తిరుపతి: జాతీయ క్రీడా దినోత్సవం - 2025 సందర్భంగా ప్రధాన కార్యాలయం నుంచి వచ్చిన సర్క్యులర్ అనుసరించి, సంయుక్త సంచాలకుడు రాధాకృష్ణ ఆమోదం తో ఉద్యోగుల రాష్ట్ర బీమా సంస్థ ఉప ప్రాంతీయ కార్యాలయం, తిరుపతి ఆధ్వర్యంలో సిబ్బందికోసం పలు క్రీడలు మరియు వినోద కార్యక్రమాలు నిర్వహించబడ్డాయి. ఆగస్టు 29, 30 తేదీల్లో క్రికెట్, పరుగు పందెం, తాడు లాగుడు, నిమ్మకాయ స్పూన్ రేసు, పుష్అప్స్, ప్లాంక్స్, మ్యూజికల్ ఛైర్స్, స్కిప్పింగ్ వంటి ఆటలు ఉత్సాహంగా జరిగాయి. ముగింపు రోజు అయిన ఆగస్టు 31న ఎస్ఆర్ఓ నుంచి అలిపిరి వరకు 2 కి.మీ. మేర మినీ మారథాన్ వాక్ నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో ఉప సంచాలకుడు, సహాయ సంచాలకులు మరియు సిబ్బంది అంతా చురుకుగా పాల్గొన్నారు. ఈ క్రీడా వేడుకలు విజయవంతంగా ముగిశాయి. ఉత్సాహంగా పాల్గొన్న ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలుపుతూ, ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి ఎల్లప్పుడూ సహకారం, ప్రోత్సాహం అందిస్తున్న సంయుక్త సంచాలకుడు రాధాకృష్ణ కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

స్మార్ట్ కార్డులు పంపిణీ

విశాలాంధ్ర-పుంగనూరు: రాష్ట్ర ప్రభుత్వం రేషన్ కార్డుదారులకు బియ్యం పంపిణీ కోసం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్మార్ట్ కార్డులను పట్టణంలోని 13 వ వార్డులో లబ్ధిదారులకు టిడిపి మాజీ కౌన్సిలర్ ఇబ్రహీం ఆదివారం పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా మాజీ కౌన్సిలర్ ఇబ్రహీం మాట్లాడుతూ ప్రజలందరికీ నాణ్యమైన రేషన్ సరుకులను పంపిణీ చేయడం కొరకు ఎలాంటి అవినీతి జరగకుండా ఈ స్మార్ట్ కార్డులను రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిందన్నారు. ప్రతి ఒక్కరు స్మార్ట్ కార్డులను తీసుకొని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. రేషన్ డీలర్లు కూడా లబ్ధిదారులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా రాష్ట్ర ప్రభుత్వం కేటాయించిన సమయంలో రేషన్ సరుకులు పంపిణీ చేయాలని కోరుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు రాజు నాసిర్ సుహేల్ తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి టీచర్స్ లీగ్ నిర్వహించడం అభినందనీయం

విశాలాంధ్ర-గూడూరు: గూడూరు పట్టణంలోని ప్రగతి సేవా సంస్థ ఆధ్వర్యంలో డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జన్మదినం సందర్భంగా ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా రాష్ట్రస్థాయి టీచర్స్ క్రికెట్ లీగ్ పోటీలు అల్లూరు ఆదిశేషా రెడ్డి ప్రభుత్వ స్టేడియంలో ప్రారంభించారు. ఈప్రారంభోత్సవ కార్యక్రమానికి 20 మండలాల కెప్టెన్లు, క్రీడాకారులు హాజరైనారు. మొదటి మ్యాచ్ గూడూరు శాసనసభ్యులు డాక్టర్ సునీల్ కుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వచ్ఛంద సేవా సంస్థలలో ప్రగతి సేవా సంస్థది ప్రత్యేక శైలి అని, కడుపేదలను గుర్తించి వారి అవసరాలను తీర్చడం మాత్రమే కాక వివిధ సందర్భాలలో వివిధ రంగాలలో ప్రాముఖ్యత కలిగిన వ్యక్తులను సన్మానించి ప్రోత్సహిస్తుందని ప్రస్తుతం ఉపాధ్యాయుల దినోత్సవం సందర్భంగా టీచర్లలో ఉన్న క్రీడా ప్రతిభని ప్రోత్సహించడానికి రాష్ట్రస్థాయి టీచర్స్ క్రికెట్ లీగ్ ను నిర్వహించడం ఆనందదాయకమని అన్నారు. నేను కూడా ప్రగతి సేవా సంస్థ సభ్యుడినని చెప్పుకోవడానికి గర్వపడుతున్నానని తెలియజేశారు. అనంతరం అధ్యక్షులు కడివేటి చంద్రశేఖర్ మాట్లాడుతూ సేవే లక్ష్యం సేవే పరమార్థం అన్న తమ సంస్థ యొక్క ఉద్దేశాన్ని అర్థం చేసుకొని ముందుకు నడిపిస్తున్న దాతలందరికి ధన్యవాదాలు తెలియజేశారు. నిత్యం విద్యా బోధనలో నిమగ్నమైన టీచర్లకు ఆటవిడుపుగా ఈ టీచర్స్ క్రికెట్ లీగ్ నిర్వహించడం గర్వకారణమ న్నారు. కార్యక్రమంలో టోర్నమెంట్ కోఆర్డినేటర్ పిడి కరిముల్లా, తెలుగుదేశం నాయకులు పట్టాభి రెడ్డి, కరుణాకర్ రెడ్డి, మస్తాన్ నాయుడు ప్రగతి సేవా సంస్థ ఉపాధ్యక్షుడు బండి ధనుంజయ రెడ్డి, ట్రెజరర్ శ్రీనివాసులు పాల్గొన్నారు.

గోపాలయ్య మణి శంకర్ సేవలు ప్రశంసనీయం

విశాలాంధ్ర-(శ్రీకాళహస్తి: పుత్తూరు పురపాలకసంఘంలో మేనేజరుగా విధులు నిర్వహిస్తున్న శ్రీకాళహస్తి పట్టణానికి చెందిన మోదుగుల గోపాలయ్య మణిశంకర్ సేవలు ప్రశంసనీయమని శ్రీకాళహస్తీశ్వరాలయ పాలకమండలి మాజీ చైర్మన్ అంజూరు తారక శ్రీనివాసులు అన్నారు. గోపాలయ్య మణిశంకర్ ఆదివారం పదవీవిరమణ పొందారు. ఈ సందర్భంగా ఆయనను అంజూరు తారక శ్రీనివాసులు ఘనంగా సత్కరించి ముక్కంటి జ్ఞాపికను అందజేశారు. ఈ కార్యక్రమంలో శ్రీవారి సురేష్, మొగరాల గణేష్, బాలిశెట్టి విజయ్ శేఖర్, పూడి రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

టిడిపి నాయకుల కర్మ క్రియల్లో ఎమ్మెల్యే

విశాలాంధ్ర-పాకాల: పాకాల మండలంలో ఆదివారం నిర్వహించిన ఇద్దరు టిడిపి నాయకుల కర్మ క్రియలలో చంద్రగిరి శాసనసభ్యులు పులివర్తి నాని పాల్గొన్నారు. పాకాల మండలం ఈ పొలగుట్టపల్లి గ్రామపంచాయతీ వెంకట రామాపురం కు చెందిన ప్రభాకర్ నాయుడు, మొగరాల గ్రామపంచాయతీ మొగరాలకు చెందిన సిద్దయ్య నాయుడు కర్మక్రియలకు ఎమ్మెల్యే పులివర్తి నాని హాజరయ్యి ప్రభాకర్ నాయుడు, సిద్దయ్య నాయుడు చిత్రపటాలకి పూల మాలలు వేసి పుష్పాంజలి ఘటించారు. ఈ కార్యక్రమంలో కూటమి ప్రభుత్వ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

తెలుగు తేజం అవార్డు ప్రదానం

విశాలాంధ్ర-బుచ్చినాయుడు కండ్రిగ: తెలుగు భాషాభివృద్ధికి మరియు తెలుగు సాంస్కృతికి కృషి చేసిన వ్యక్తులకు అందించే ఒక పురస్కారం దీనిని వివిధ సంస్థలు అందిస్తాయి అంతర్జాతీయ శ్రీ శ్రీ కళావేదిక తెలుగు భాషాభివృద్ధి సేవలు అందించే వారికి ఈ అవార్డును అందజేస్తారు తిరుపతి జిల్లా బి ఎన్ కండ్రిగ మండలంలోని కల్లివెట్టు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆంగ్ల ఉపాధ్యాయుడిగా సేవలందిస్తున్న కవి జానపద కళాకారుడు పోలూరు జగన్నాథం ఎస్ టి యు సాంస్కృతిక జిల్లా విభాగ అధ్యక్షుడు కి ఆదివారం పల్నాడు జిల్లా కేంద్రం నందు నరసరావుపేట లోని భువనచంద్ర టౌన్ హాల్ నందు ప్రముఖుల చేతుల మీదగా తెలుగుదేశం అవార్డు అందుకున్నారు. తెలుగు భాషా మరియు సంస్కృతిని ప్రోత్సహించడం తెలుగు భాషాభివృద్ధికి పాటుపడే వ్యక్తులను పరిచయం చేసుకోవడం సామాజిక సాంస్కృతిక రంగాలలో తమదైన ముద్ర వేసిన తెలుగు తేజాలను గుర్తించ అవార్డు అందజేస్తున్నారు. అవార్డు అందుకున్న మాస్టారు అని అనేకమంది హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో శ్రీశ్రీ కళావేదిక అంతర్జాతీయ చైర్మన్ కత్తిమండ ప్రతాప్, జాతీయ చైర్మన్ ఈశ్వరి, భూషణం మరియు నరసరావుపేట శాసనసభ్యులు చదలవాడ అరవింద్ బాబు, రాష్ట్ర గ్రంథాలయ సంస్థ చైర్మన్ కోటేశ్వరరావు,మరియు జాతీయ పతాక రూపశిల్పి పింగళి వెంకయ్య మనవడు నరసింహారావు, గుర్రం జాషువా మనవరాలు తదితరులు పాల్గొన్నారు.

స్త్రీ శక్తి ర్యాలీ విజయవంతం చేసిన వారికి ధన్యవాదాలు

పులి వర్తి సుధా రెడ్డి

విశాలాంధ్ర-చంద్రగిరి: శనివారం చంద్రగిరిలో జరిగిన స్త్రీ శక్తి విజయోత్సవ ర్యాలీ మరియు బహిరంగ సభకు రాష్ట్రంలోనే అత్యధిక స్థాయిలో వేలాదిమంది మహిళలు పాల్గొని దిగ్విజయం చేసినందుకు శాసనసభ్యులు పులి వర్తి నాని సతీమణి తెలుగుదేశం పార్టీ మహిళా నాయకురాలు పులివర్తి సుధా రెడ్డి ఓ ప్రకటనలో హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ సభను ఇంత విజయవంతం అవ్వటానికి రాత్రి పగలు కష్టపడి పనిచేసిన తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులను ఆమె ప్రత్యేకంగా అభినందించారు. అలాగే ఈ సభకు సహకరించిన మీడియా, పోలీసులకు ఆమె ధన్యవాదాలు తెలుపారు. మండుటెండను సైతం లెక్కచేయకుండా కూటమి ప్రభుత్వం మహిళలకు స్త్రీ శక్తి నామకరణతో ఉచిత బస్సు సౌకర్యం కల్పించినందుకు కృతజ్ఞతతో హాజరైన ప్రతి అక్కా చెల్లెళ్ళకు ఆమె ప్రత్యేక అభినందనలు తెలిపుతున్నట్లు పేర్కొన్నారు. మహిళా శక్తి అంటే ఏమిటో నిరూపించుకున్నారన్నారు. ఈ స్ఫూర్తితో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మహిళలను అన్నిరంగాల్లో ముందుకు తీసుకెళ్ళే దిశగా శాసనసభ్యులు పులి వర్తి నాని చొరవతో తమ వంతు ప్రయత్నాలు సాగిస్తామని మహిళలకు సుధా రెడ్డి హామీ ఇచ్చారు. భవిష్యత్తులో కూడా ఇదే తరహాలో రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్న కూటమి ప్రభుత్వానికి అండగా నిలవాలని కోరారు.

సెప్టెంబరు నెలలో ప్రసన్న వేంకటేశ్వరస్వామివారి ఆలయంలో విశేష ఉత్సవాలు

విశాలాంధ్ర-తిరుపతి: అప్పలాయగుంట శ్రీ ప్రసన్న వేంకటేశ్వరస్వామి వారి ఆలయంలో సెప్టెంబరు నెలలో పలు విశేష ఉత్సవాలు జరుగను న్నాయి. సెప్టెంబరు 2న మంగళ వారం ఉదయం 8 గంటలకు అష్టదళ పాదపద్మారాధన సేవ. 5న శ్రవణ నక్షత్రం సందర్భంగా ఉదయం కళ్యాణోత్సవం. 5, 12, 26వ తేదీలలో శుక్రవారం సందర్భంగా ఉదయం 7 గంటలకు వస్త్రాలంకరణ సేవ, అభిషేకం. 10న ఉదయం 8 గంటలకు అష్టోత్తర శత కలశాభిషేకం. 7, 14, 21, 28వ తేదీలలో శ్రీ ప్రసన్న ఆంజనేయస్వామివారికి ఉదయం 8.15 గంటలకు అభిషేకం.

మెగా రక్తదాన శిబిరం



విశాలాంధ్ర-సూళ్లూరుపేట: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ ముందస్తు జన్మదిన వేడుకల్లో భాగంగా సూళ్ళూరుపేట పట్టణం నందు జనసేన పార్టీ నాయకులు ఆవుల రమణ, షేక్ మాభాష, ఆధ్వర్యంలో నోవా బ్లడ్ బ్యాంక్ సహకారంతో మెగా రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ రక్తదాన శిబిరాన్ని కూటమి నాయకులు ముఖ్య అతిథులుగా ఆకుతోట రమేష్, మాధవ నాయుడు, ఆదినారాయణ రెడ్డి ప్రారంభించారు. ఈ రక్తదాన శిబిరంలో జన సైనికులు మెగా అభిమానులు పట్టణ ప్రజలు స్వచ్ఛత రక్త దాతలు 52 మంది రక్తదానం చేశారు. మాభాష మాట్లాడుతూ ఉప ముఖ్యమంత్రిగా ఇప్పటికే దేశంలోనే తనకంటూ ఒక ప్రత్యేక స్థానాన్ని ఏర్పరచుకుని రాష్ట్ర ప్రజలకు సేవలందిస్తున్న పవన్ కళ్యాణ్ గారు రానున్న రోజుల్లో ఉన్నత శిఖరాలకు ఎదగాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నామని అన్నారు. నిస్వార్థ రాజకీయం, ప్రజా క్షేమమే ఊపిరిగా నేడు రాష్ట్ర ప్రజలకు ప్రభుత్వం నుంచి వస్తున్న అన్ని సంక్షేమాలు అందాలని ప్రజలకు బాసటగా నిలిచిన మహోన్నతమైన వ్యక్తిత్వం పవన్ కళ్యాణ్ సొంతమని మా భాష తన అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. ఈరక్తదాన శిబిరంలో రక్తదానం చేసిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు హరిబాబు, కోటి, దాసు, రాము, సురేష్, తేజ, సూర్య, కిరణ్ జనసేన విరామహిళ పద్మజ, సుజాత, అధిక సంఖ్యలో అభిమానులు పాల్గొన్నారు.

దొంగల ముఠా అరెస్ట్.. బంగారు ఆభరణాలు స్వాధీనం

విశాలాంధ్ర-చిత్తూరు: జిల్లాలో వివిధ ప్రాంతాల్లో చోరీలకు పాల్పడుతున్న ముగ్గురిని అరెస్ట్ చేసి వారి వద్ద నుంచి బంగారు నగలు రెండు ద్విచక్ర వాహనాలు స్వాధీనం చేసుకున్నట్లు చిత్తూరు జిల్లా ఎస్పీ మణికంఠ చందోల్ తెలిపారు. తమిళనాడుకు చెందిన అంసా యూసన్, మహమ్మద్ పితా అనే వ్యక్తులు చిత్తూరు జిల్లాలో పలు ప్రాంతాల్లో ఒంటరిగా ఉంటున్న మహిళల బంగారు చైన్లను లాక్కుని వెళ్లేవారని. ఈ సంఘటనపై పలు పోలీస్ స్టేషన్లలో కేసులు నమోదైన నేపథ్యంలో ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేసి దర్యాప్తు చేపట్టడం జరిగిందన్నారు. దీంతో ఆదివారం వచ్చిన సమాచారం మేరకు చిత్తూరు నగరం చామంతి పురం వద్ద ఇద్దరిని అరెస్ట్ చేసి వారి వద్ద 20 లక్షల విలువ చేసే బంగారు నగలతో పాటు రెండు ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. అలాగే ఇటీవల చిత్తూరు మండలం బంగారెడ్డిపల్లిలో చోరీకి సంబంధించి తమిళనాడు రాష్ట్రం రాణి పేట కు చెందిన ప్రశాంత్ అనే వ్యక్తిని అరెస్ట్ చేసి 65 గ్రాముల బంగారు నగలతో పాటు 42,000 నగదును స్వాధీనం చేసుకున్నట్లు ఎస్పీ తెలిపారు.

బి రామాపురంలో వినాయక స్వామి నిమజ్జనం



విశాలాంధ్ర -పూతలపట్టు: పూతలపట్టు మండలం బి రామాపురం గ్రామంలో ఘనంగా శ్రీ వినాయక స్వామి నిమజ్జనం జరిగినది ఇందులో భాగంగా బి రామాపురంకు చెందిన టెండూల్కర్ ,వంశి, ఆధ్వర్యంలో వినాయక స్వామి వారి విగ్రహం ఏర్పాటు చేయడం జరిగినది .టెండూల్కర్ కుటుంబం ఆధ్వర్యంలో లడ్డు పెట్టడం జరిగినది. లడ్డు వేలం పాటలో 5500 టెండుల్కర్ పాడడం జరిగినది. ప్రతి సంవత్సరము ఈ గ్రామంలో జరిగే వినాయక చవితి ఉత్సవాలు దేరామాపురం గ్రామ పెద్దలు యూత్ మహిళ సంఘాల ఆధ్వర్యంలో ఘనముగా నిర్వహించడం ఆ గ్రామ యూత్ ప్రజలు చెప్పడం జరిగినది.

వినాయకుని దర్శించుకున్న జనసేన నాయకుడు

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: పట్టణంలోని సన్నిధివీధిలో ఏర్పాటు చేసిన వినాయకస్వామిని ఆదివారం శ్రీకాళహస్తి జనసేన మండలాధ్యక్షుడు దండి రాఘవయ్య దర్శించుకున్నారు. ఆయనకు కమిటీ సభ్యులు ఆహ్వానం పలికారు. ఈ సందర్భంగా ఆయన 9వ రోజు నిమజ్జనానికి తన వంతు ఆర్థిక సాయం చేశారు. ఈ కార్యక్రమంలో సన్నిధివీధి వినాయక కమిటీ నాయకులు భీమవరం భానుప్రకాష్, పోలూరు మునీశ్వరరాయల్, మచ్చ జితేంద్ర, హర్షిత్, తదితర భక్తబృందం పాల్గొన్నారు.

భక్తులకు అన్నదానం

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: వినాయక చవితి ఉత్సవాలను పురస్కరించుకుని పట్టణవ్యాప్తంగా పలు వినాయక ప్రతిమలను ఏర్పాటు చేశారు. అందులో భాగంగా కొన్ని ఆదివారం నిమ్మజంచేశారు. ఈ నేపథ్యంలో టీడీపీ యువనాయకుడు, మాజీ కౌన్సిలర్ నాగమల్లి దుర్గాప్రసాద్ పలు వినాయక మండపాల వద్ద అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ వినాయక చవితిఉత్సవాలను పురస్కరించుకుని ఇలా అన్నదానం చేయడం ఆనందంగా ఉందని తెలిపారు. ప్రతి ఒక్కరికి వినాయకస్వామి ఆశీస్సులు ఉండాలని కోరుకున్నారు. ఈకార్యక్రమంలోవినయ్‌కుమార్, సాయి, యశ్వంత్ తదితరులు పాల్గొన్నారు.

డాక్టరేట్ అందుకున్న డాన్స్ మాస్టర్ కె. రాజేంద్ర

విశాలాంధ్ర - చంద్రగిరి: చంద్రగిరి మండలం రాయలపురం గ్రామానికి చెందిన కె. రాజేంద్ర అరుదైన డాన్స్ మాస్టర్ అవార్డును అందుకున్నాడు. అభినయ అకాడమీ ద్వారా లక్ష మంది కి డ్యాన్స్ లో శిక్షణ ఇవ్వడమే కాకుండా ఆదర్శ రైతు పేరుతో కన్నడంలో రైతులకు ఉపయోగపడేలా సినిమాను నిర్మించినందుకుగాను ఏసియన్ ఇంటర్నేషనల్ కల్చర్ అకాడమీ ప్రతినిధులు ద్వారా ఏసియన్ ఇంటర్నేషనల్ అచీవ్ మెంట్ డాక్టరేట్ అవార్డును అందుకున్నాడు. చంద్రగిరి పరిసర ప్రాంతాలలోనూ ఆయన డాన్స్ పాఠశాల నిర్వహించి లాభాపేక్ష లేకుండా ఎంతోమందిని ఉత్తమ డాన్సర్లుగా తీర్చిదిద్దాడు. డాక్టరేట్ అవార్డు అందుకున్న కె. రాజేంద్ర అంచెలంచెలుగా ఎదిగి మరెన్నో అవార్డులు పొందాలని ఆయన అభిమానులు, స్నేహితులు, స్థానికులు సర్వత్రా శుభాకాంక్షలు తెలిపారు.

పేదల పక్షపాతి ఎన్టీఆర్: పులివర్తి నాని

విశాలాంధ్ర - పాకాల : మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ నందమూరి తారక రామారావు పేదల పక్షపాతి అని చంద్రగిరి శాసనసభ్యులు పులివర్తి నాని పేర్కొన్నారు. ఆదివారం పాకాల మండలంలోని మొగరాల గ్రామపంచాయతీ కృష్ణాపురంలో నందమూరి తారక రామారావు విగ్రహాన్ని ఆవిష్కరించారు.ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే పులివర్తి నాని ముఖ్య అతిథిగా విచ్చేశారు. విగ్రహ ఆవిష్కరణ అనంతరం పులివర్తి నాని మాట్లాడుతూ పేదల కోసం ఎన్నో సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టిన మహనీయుడు ఎన్టీఆర్ అని తెలిపారు. నందమూరి తారక రామారావు 1982 సంవత్సరం మార్చి 29 వ తేదీన తెలుగుదేశం పార్టీ ఏర్పాటు చేశారని పార్టీ ఏర్పాటు చేసిన ఆరు నెలల్లోనే ఎన్నికల్లో అద్భుత విజయం సాధించి ముఖ్యమంత్రి అయ్యారన్నారు. ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించిన వెంటనే పేదల కోసం కిలో 2 రూపాయల బియ్యంతో పాటుగా బడుగు బలహీన వర్గాలకు అనేక సంక్షేమ పథకాలను ప్రవేశ పెట్టి చరిత్రను సృష్టించిన వ్యక్తి నందమూరి తారక రామారావు అని కొనియాడారు. నందమూరి తారక రామారావు మహోన్నత వ్యక్తి అని అటువంటి మహానుభావుడి విగ్రహం ఆవిష్కరించడం తన పూర్వజన్మ సుకృతంగా భావిస్తున్నానన్నారు. ఈ కార్యక్రమంలో కూటమి ప్రభుత్వ నాయకులు, కార్యకర్తలు, మహిళలు, యువత పాల్గొన్నారు.

ఆదిభట్ల నారాయణదాస విగ్రహానికి

ఘనంగా పుష్పాంజలి

విశాలాంధ్ర-తిరుపతి: హరికథా పితామహునిగా పేరున్న అజ్జాడ ఆదిభట్ల నారాయణదాస 160వ జయంతిని పురస్కరించుకుని తిరుపతిలోని టిటిడి శ్రీ వేంకటేశ్వర సంగీత, నృత్య కళాశాల ప్రాంగణంలో ఆయన విగ్రహానికి ఆదివారం ఉదయం కళాశాల ప్రిన్సిపాల్ డా. ఉమా. ముద్దుబాల, డిపిపి సెక్రటరీ శ్రీరామ్ రఘునాథ్ లు ఘనంగా పుష్పాంజలి సమర్పించారు. అనంతరం కళాశాల విద్యార్థులు బృందగానం నిర్వహించారు. శ్రీ ఎస్వీ మ్యూజిక్ కళాశాల నుండి ఊరేగింపుగా మహతి ఆడిటోరియం చేరుకున్నారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు, విద్యార్థులు డిపిపి కళాకారులు పాల్గొన్నారు.

హైవే లో అండర్ బ్రిడ్జి నిర్మించాలని శవంతో ధర్నా

విశాలాంధ్ర-రొంపిచెర్ల: నేషనల్ హైవే లోని రొంపిచెర్ల క్రాస్ వద్ద అండర్ బ్రిడ్జి ఏర్పాటు చేయాలని ప్రజలు ఆదివారం నేషనల్ హైవే ధర్నా నిర్వహించారు. శనివారం రాత్రి మృతి చెందిన కూలీ జయచంద్ర శవంతో రోడ్డుకు అడ్డం గా ఆటోలు పెట్టి ధర్నా కు దిగారు. బెంగళూరు- తిరుపతి జాతీయ రహదారిలోని రొంపిచెర్ల క్రాస్ రోడ్డు వద్ద అండర్ బ్రిడ్జి లేక పోవడం వలన నిత్యం రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయని తెలిపారు. రోడ్డు దాటుతూ ప్రమాదాలకు గురై పలువురు మృతి చెందారని అన్నారు. ఇక్కడ అండర్ బ్రిడ్జి నిర్మించాలని హైవే అధికారులకు, జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేసిన లాభం లేదన్నారు. శనివారం రాత్రి కూడా రాయి కొట్టే కూలి జయచంద్ర రోడ్డు దాటుతుండగా కారు ఢీకొని మృతి చెందారని తెలిపారు. నిత్యం ఇక్కడ ప్రమాదాలు జరుగుతున్న అధికారులు గాని, ప్రజా ప్రతినిధులు గాని పట్టించుకోవడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. వెంటనే ఇక్కడ అండర్ పాస్ నిర్మాణం చేపట్టాలని, లేదా రోడ్డుకు 20 అడుగులు ఎత్తులో పైన ఐరన్ పైపులుతో రోడ్డు వేయాలని కోరారు. హైవే లో ధర్నా చేయడంతో భారీ సంఖ్యలో వాహనాలు నిలిచి పోవడంతో రొంపిచెర్ల ఎస్ఐ సుబ్బారెడ్డి అక్కడికి చేరుకున్నారు. నేషనల్ హైవేలో ధర్నా చేయరాదని ఏదైనా సమస్య ఉంటే కాంట్రాక్టర్‌తో మాట్లాడి న్యాయం చేస్తామని హామీ ఇవ్వడంతో ప్రజలు ధర్నాను విరమించారు. అయితే సమస్య పరిష్కారం కాకపోతే మళ్ళీ ధర్నా చేస్తామని ప్రజలు హెచ్చరించారు.

భక్తిశ్రద్ధలతో వినాయకుని నిమజ్జనం

విశాలాంధ్ర-పుత్తూరు: పుత్తూరు పట్టణం, మండల పరిధిలోని పలు గ్రామీణ ప్రాంతాల్లో వినాయక చవితి ఉత్సవాల సందర్భంగా మండపాలలో ఏర్పాటుచేసిన వినాయక స్వామి విగ్రహాలు ఆదివారం సాయంత్రం నిమజ్జనం కార్యక్రమం నిర్వహించారు. పట్టణంలోని పలు చోట్ల మండపాలలో ఏర్పాటు చేసిన వినాయక స్వాములను ఉదయం ప్రత్యేక పూజలు అలంకరణలు చేశారు. సాయంత్రం అంగరంగ వైభవంగా ప్రత్యేక పుష్పాలతో అలంకరించి మంగళ వాయిద్యాలు నడుమ పురవీధుల్లో ఊరేగిస్తూ నిమజ్జనా కార్యక్రమాన్ని నిర్వహించారు. ముందుగా మండపాల వద్ద యువకులు రంగులు చల్లుకుంటూ ఉత్సాహంగా ఉట్టి కొట్టే కార్యక్రమం కూడా నిర్వహించారు బుధవారం వినాయక చవితి నుంచి ఐదు రోజులపాటు మండపాలలో ఏర్పాటు చేసిన వినాయక స్వాములను పూజలు అనంతరం నిమజ్జనం చేశారు అనంతరం భక్తులు స్వామి వారికి మంగళ హారతులు ఇచ్చి పూజలు చేశారు అలాగే భక్తులకు తీర్థప్రసాదాలు అందించారు

ఘనంగా సత్యనారాయణ స్వామి వ్రతం

విశాలాంధ్ర-తడ: వినాయక చవితి సందర్భంగా తడ కుమారీ లే అవుట్ వద్ద ప్రతిష్ఠించిన వినాయక విగ్రహం వద్ద ఐదు రోజులు పాటు నిర్వహిస్తున్న వినాయక చవితి వేడుకలలో శనివారం రాత్రి సత్యనారాయణ వ్రతాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రత్యేక కార్యక్రమాలను చేపట్టారు.బాలికలచే కూచిపూడి నృత్యం అందరినీ ఆకట్టుకుంది. సత్యనారాయణ వ్రతానికి బ్రాహ్మణులచే ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తులకు తీర్థ ప్రసాదాలను అందజేశారు. ఐదవ రోజైన ఆదివారం వినాయక విగ్రహాన్ని అంగరంగ వైభవంగా ఊరేగింపుగా వెళ్ళి పులికాట్ సరస్సులో నిమజ్జనాన్ని పూర్తి చేశారు.

కలెక్టరేట్‌లో ప్రజాసమస్యల పరిష్కార వేదిక

కాల్ సెంటర్ 1100 సేవలను వినియోగించుకోండి: జిల్లా కలెక్టర్

విశాలాంధ్ర–తిరుపతి: ప్రజల నుంచి వారి సమస్యలను స్వీకరించి, వాటిని పరిష్కరించేందుకు సెప్టెంబర్ 1వ తేదీన సోమవారం ఉదయం 10 గంటల నుండి ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రిడ్రెస్సల్ సిస్టం) కార్యక్రమాన్ని తిరుపతి జిల్లా కేంద్రం తో పాటు గ్రామ, మండల, డివిజన్ స్థాయిలో నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ డా ఎస్ వెంకటేశ్వర్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. కలెక్టరేట్లో స్వీకరించే అర్జీలను త్వరగా పరిష్కరించేందుకు తిరుపతి లో జరగనున్న పిజిఆర్ఎస్ కార్యక్రమంలో అందుబాటులో ఉంటారని ఈ సందర్భంగా తెలిపారు. అర్జీదారులు వారి అర్జీలను జిల్లా కలెక్టరేట్‌కు వచ్చే అవసరం లేకుండా Meekosam.ap.gov.in వెబ్సైట్ నందు నమోదు చేసుకోవచ్చని, వారి యొక్క అర్జీల నమోదు, నమోదైన అర్జీల యొక్క ప్రస్తుత స్థితికి సంబంధించిన సమాచారాన్ని తెలుసుకునేందుకు 1100 నెంబర్ ను సంప్రదించగలరని ఆ ప్రకటనలో పేర్కొన్నారు. అర్జీదారులు తమ అర్జీలను సంబంధిత గ్రామ, మండల, డివిజన్లలో అధికారులకు ఇవ్వాలని సూచించారు. మండల, డివిజన్ స్థాయిలో సమస్యలు పరిష్కారం కాని అర్జీదారులు జిల్లా కేంద్రంలో జరిగే ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమానికి వచ్చి అర్జీలను అందజేయాలని తెలిపారు. జిల్లా ప్రజలు పిజిఆర్ఎస్ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.

సెప్టెంబరులో శ్రీ కోదండరామస్వామివారి ఆలయంలో విశేష ఉత్సవాలు

విశాలాంధ్ర–తిరుపతి: శ్రీ కోదండ రామాలయంలో సెప్టెంబరు నెలలో పలు విశేష ఉత్సవాలు జరుగనున్నాయి. వాటి వివరాలు ఇలా ఉన్నాయి.– సెప్టెంబరు 6, 13, 20, 27వ తేదీల్లో శనివారం సందర్భంగా ఉదయం 6 గంటలకు శ్రీ సీతారామ లక్ష్మణుల మూలవర్లకు అభిషేకం నిర్వహిస్తారు. సెప్టెంబరు 7న పౌర్ణమి సందర్భంగా ఉదయం 9.30 గంటలకు అష్టోత్తర శతకలశాభిషేకం నిర్వహిస్తారు. సెప్టెంబరు 7న చంద్రగ్రహణం సందర్భంగా మధ్యాహ్నం 3 గంటలకు ఆలయం మూత.– సెప్టెంబరు 17న పునర్వసు నక్షత్రం సందర్భంగా ఉదయం 11 గంటలకు శ్రీ సీతారాముల కల్యాణం జరుగనుంది. సాయంత్రం 5.30 గంటలకు స్వామి, అమ్మవారిని తిరుచ్చిపై ఆలయ నాలుగు మాడ వీధుల గుండా శ్రీరామచంద్ర పుష్కరిణి వద్దకు ఊరేగింపుగా తీసుకెళతారు. సాయంత్రం 6.30 గంటలకు ఊంజల్‌సేవ నిర్వహిస్తారు. సెప్టెంబరు 21న అమావాస్య సందర్భంగా ఉదయం 9 గంటలకు సహస్ర కలశాభిషేకం చేపడతారు. రాత్రి 7 గంటలకు హనుమంత వాహనసేవ జరుగనుంది.

తుమ్మలగుంటలో ఘనంగా నిమజ్జనం వేడుకలు

హాజరైన చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి, చెవిరెడ్డి హర్షిత్‌రెడ్డి

విశాలాంధ్ర–తిరుపతి రూరల్: తిరుపతి రూరల్ మండలంలోని అన్ని గ్రామ పంచాయతీలలో ఏర్పాటు చేసియున్న వినాయకుని ప్రతిమలను ఆదివారం సాయంత్రం నిమజ్జనంకు తరలించారు. అందులో ప్రధానంగా తుమ్మలగుంట శ్రీ కల్యాణ వేంకటేశ్వరస్వామి వారి ఆలయం వద్ద ఏర్పాటు చేసిన తుంబుర వినాయకుని నిమజ్జనంను ఘనంగా నిర్వహించారు. ముందుగా ఆలయం వద్ద భక్తులకు అన్నదానం నిర్వహించిన యువకులు, ఆ తరువాత ఉట్టికొట్టి భక్తులకు కనువిందు కలిగించారు. వైఎస్ఆర్‌సీపీ విద్యార్థి విభాగం జిల్లా అధ్యక్షులు చెవిరెడ్డి హర్షిత్‌రెడ్డి ఉట్టికొట్టి అందరినీ అలరించగా చంద్రగిరి నియోజకవర్గం పార్టీ ఇన్‌చార్జి చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి నిమజ్జనం వేడుకల్లో పాల్గొన్నారు. కల్యాణ వేంకటేశ్వరస్వామి ఆలయం వద్ద నుంచి బయలుదేరిన తుంబుర వినాయకుని ప్రతిమకు గ్రామంలో పూజలు అందించారు. అనంతరం దామినేడు వద్దనున్న చెరువులో నిమజ్జనం చేశారు. అదేవిధంగా పేరూరు, హరిపురం కాలనీ, జనార్ధన కాలనీ, చిగురువాడ, మల్లంగుంట, సి.గొల్లపల్లి, వేదాంతపురం, అవిలాల, సాయినగర్, లింగేశ్వరనగర్, పుదిపట్ల, పెరుమాళ్లపల్లి, సి.మల్లవరం గ్రామాల్లోని వినాయకుని ప్రతిమలను నిమజ్జనంకు తరలించారు. వినాయక నిమజ్జనంతో ఆయా గ్రామాల్లోని యువత రంగులు చల్లుకుంటూ టపాకాయలు పేల్చుతూ సంబరాలు చేసుకున్నారు.

ఘనంగా కోలా ఆనంద్ దంపతులకు

వివాహ వార్షికోత్సవ వేడుకలు

విశాలాంధ్ర–శ్రీకాళహస్తి: బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు కోలా ఆనంద్ దంపతుల వివాహ వార్షికోత్సవ మహోత్సవ వేడుకలు ఆదివారం ఘనంగా జరిగాయి. పలువురు ప్రముఖులు వారికి శుభాకాంక్షలు తెలిపి సత్కరించారు. ఈ సందర్భంగా ఇలాంటి పెళ్లి రోజులు మరెన్నో జరుపుకోవాలని వాయు లింగేశ్వర స్వామి ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ సభ్యులు చొక్కాని రామ్మూర్తి, నాగలాపురం గోవర్ధన్, జిల్లా అధికార ప్రతినిధి కొండేటి గోపాల్, పట్టణ అధ్యక్షులు హరీష్ రెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యులు లింగా బత్తిని గోపాల్, మాజీ ప్రధాన కార్యదర్శి కోనేటి అయ్యప్ప, ప్రధాన కార్యదర్శులు చందు రాయల్, సిద్దు రాయల్ , పట్టణ యువ మోర్చా అధ్యక్షులు తానికొండ్ల భరత్ కుమార్ నాయుడు, ఓబీసీ మోర్చా అధ్యక్షులు కన్నా వెంకటేశ్వర్లు, మోదుగుల నాగరాజు, యువ మోర్చా సభ్యులు రవి రాయల్, చోటు, బిందు రాయల్, నానీ, శివా రెడ్డి, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

వేనాడు గంధ మహోత్సవంలో ఎమ్మెల్యే

విశాలాంధ్ర–తడ: మండల పరిధిలోని వేనాడు దీవిలో వెలసి ఉన్న బాబా హాజరత్ షేక్ దావూద్ షా వల్లిలాహ 30వ గంతమహోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సూళ్లూరుపేట శాసనసభ్యులు నెలవల విజయశ్రీ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. దర్గా కమిటీ నిర్వాహకులు ఎమ్మెల్యేకు ఆలయ మర్యాదలతో సత్కరించారు. ప్రతి ఏటా నిర్వహించే ఈ గందమహోత్సవానికి రాష్ట్ర నలుమూలల నుండే కాక పొరుగు రాష్ట్రాల నుండి కూడా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని మొక్కులు తీర్చుకుంటారు. గత ఏడాది వరకు రేకుల షెడ్డులో బాబా సమాధి ఉండేది కానీ ఈ ఏడాది బాబా హుండీ ఆదాయంతో శాశ్వత భవనాన్ని నిర్మించి భక్తులకు ఎలాంటి అసౌకర్యం లేకుండా సమాధి వద్ద ప్రత్యేక ప్రార్థనలను నిర్వహించుకునేందుకు వీలుకావడంతో భక్తులు సంతోషాన్ని వ్యక్తం చేశారు. వేనాడు గ్రామం నుండి దర్గా వరకు దీపాలంకరణ ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఆలయ కమిటీ నిర్వాహకులు సుదర్శన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ గంద మహోత్సవం భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా సౌకర్యాలు కల్పించారు. సూళ్లూరుపేట సిఐ మురళీకృష్ణ తడ ఎస్ఐ కొండప్ప నాయుడు పోలీస్ సిబ్బంది తో భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలవకుండా పూర్తి బందోబస్తు ఏర్పాటు చేశారు.

గొడుగులు,పాదరక్షలు పంపిణీ

విశాలాంధ్ర–కోట: మండల కేంద్రంలో వెలసివున్న శ్రీకోటమ్మతల్లి ఆలయ ప్రాంగణంలో ఆదివారం శ్రీసీతారామ ధార్మిక సేవా సంస్థ ఆధ్వర్యంలో 16 మందికి గొడుగులు,పాదరక్షలు అందజేశారు. విశ్రాంత ఉపాధ్యాయులు ఆవుల సుబ్బయ్య,కోటమ్మ దంపతుల ఆర్థిక సహాయంతో పదివేల రూపాయల విలువచేసే గొడుగులు, పాదరక్షలను శ్రీ షిరిడి సాయి అక్షయ సేవా సమితి సంస్థ అధ్యక్షులు అల్లం రమణయ్య, ప్రగతి విద్యాసంస్థల అధినేత పసుపులేటి కిషోర్ చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆర్థికంగా వెనుకబడిన వారికి ఇటువంటి సేవా కార్యక్రమాలు చేయడం సంతోషకరమన్నారు. ఈ కార్యక్రమంలో పెళ్లూరు కోటేశ్వరరెడ్డి, బాబూరావు, పన్నగ సాయి, సంస్థ ప్రతినిధులు దీవి అనంతబాబు, హేమంత్ శర్మ,నరేష్ శర్మ, సాయిబాబు,నందకుమార్ శర్మ తదితరులు పాల్గొన్నారు.

మన్ కీ బాత్ కు ప్రపంచవ్యాప్తంగా స్పందన

విశాలాంధ్ర–శ్రీకాళహస్తి: ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నిర్వహిస్తున్న మన్‌కీ బాత్ కార్యక్రమానికి ప్రపంచవ్యాప్తంగా విశేష స్పందన లభిస్తోందని బీజేపీ తిరుపతి జిల్లా మాజీ అధ్యక్షులు డాక్టర్ చంద్రప్ప అభిప్రాయపడ్డారు. ఆదివారం ఆయన తన కుటుంబ సభ్యులు, రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు కండ్రిగ ఉమ, 109వ పోలింగ్ బూత్ అధ్యక్షురాలు ప్రియాంక, పోలింగ్ బూత్ సభ్యులు పరంజ్యోతి, వార్డు సభ్యులు తో కలసి టీవీలో ప్రసారమైన మన్ కీ బాత్ కార్యక్రమాన్ని వీక్షించారు. ఆయన మాట్లాడుతూ ప్రతి నెల చివరి ఆదివారం ప్రసారమయ్యే ఈ కార్యక్రమం దేశ ప్రజలకు ప్రేరణాత్మకంగా మారిందని ఆయన పేర్కొన్నారు. మోదీ తన మనసులో మాటలను ప్రజలతో పంచుకుంటూ, సామాజిక, సాంస్కృతిక, శాస్త్రీయ, క్రీడా రంగాలతో పాటు అభివృద్ధి అంశాలపై విలువైన సందేశాలను అందిస్తున్నారని తెలిపారు. ఇటీవల జరిగిన మన్ కీ బాత్ ఎపిసోడ్‌లో ప్రధాని నరేంద్ర మోదీ మధ్యప్రదేశ్‌లోని యువ ఫుట్‌బాల్ క్రీడాకారుల ప్రతిభను గుర్తించి ప్రస్తావించారని, అది విన్న జపాన్‌కు చెందిన ఒక సంస్థ ఆ క్రీడాకారులకు ఉచితంగా శిక్షణ ఇవ్వడానికి ముందుకు రావడం ఈ కార్యక్రమ ప్రభావానికి నిదర్శనమని చంద్రప్ప వివరించారు. ప్రధాని ప్రసంగాల ద్వారా దేశవ్యాప్తంగా లక్షలాది మందికి ఉత్సాహం, ఆత్మవిశ్వాసం పెరుగుతోందని, ప్రతి ఒక్కరూ మన్ కీ బాత్ కార్యక్రమాన్ని ఆసక్తిగా వీక్షించి అందులోని స్ఫూర్తిని ఆచరణలోకి తీసుకురావాలని ఆయన పిలుపు నిచ్చారు.

చంద్రబాబును కలిసిన పోతుకుంట విజయబాబు

విశాలాంధ్ర–పుత్తూరు: రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుని కుప్పం పర్యటంలో రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యనిర్వాహక కార్యదర్శిగా పోతుగుంటు విజయబాబు మర్యాదపూర్వకంగా కలిసి నగిరి నియోజకవర్గ అభివృద్ధిపై దృష్టి పెట్టాలని ఆయన కోరారు. అలాగే తెదేపా నాయకులు కార్యకర్తలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చిన్న చిన్న పనులపై స్పందిస్తూ అన్ని విధాలుగా వారికి అండగా నేను ఉంటానని తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్యకర్తలు తదితరులు భారీగా పాల్గొన్నారు.

ఘనంగా నిమజ్జనం-దగ్గరుండి పరిశీలించిన కమిషనర్

విశాలాంధ్ర -తిరుపతి : వినాయక నిమజ్జన వేడుకలు ఆదివారం ఘనంగా జరిగాయి. నగరపాలక సంస్థలో ఏర్పాటు చేసిన వినాయకుడికి మేయర్ డాక్టర్ శిరీష, కమిషనర్ ఎన్.మౌర్య ప్రత్యేకంగా పూజలు నిర్వహించారు. అనంతరం వినాయక సాగర్ వరకు ర్యాలీ గా వినాయక సాగర్ కు చేరుకుని నిమజ్జనం చేశారు. నగరపాలక సంస్థ నుండి విగ్రహ ఊరేగింపులో ఉద్యోగులు చేసిన నృత్య ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య, ఎస్పీ హర్షవర్ధన్ రాజు మాట్లాడుతూ నగరపాలక ఆధ్వర్యంలో, పోలీస్, తుడా, ఫైర్, తదితర విభాగాల ఆధ్వర్యంలో వినాయక సాగర్ లో అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా చేశామని అన్నారు. నిమజ్జనకు వచ్చేవారు కూడా చాలా జాగ్రత్తగా వచ్చి నిమజ్జనం చేయాలని అన్నారు. నలుమూలలా సీసీ కెమెరాలు ఏర్పాటు చేశామని, అందరూ జాగ్రత్తగా ఉండాలని అన్నారు.

3.55 లక్షల రూపాయలు పలికిన లడ్డు

విశాలాంధ్ర -తిరుపతి : తిరుపతి నగరపాలక సంస్థలో నిర్వహించిన వినాయక చవితి వేడుకల్లో ఏర్పాటు చేసిన లడ్డును 3.55 లక్షల రూపాయలు పలికింది. నగరపాలక సంస్థ కార్యాలయంలో ఏర్పాటు చేసిన.లడ్డును ప్రతి ఏడాది వేలం పాట నిర్వహిస్తారు. ఈ ఏడాది నిర్వహించిన వేలం పాట పోటాపోటీగా జరిగింది. ఇందులో ఇంజినీరింగ్ అధికారులు 3.55 లక్షల రూపాయలకు పాడి దక్కించుకున్నారు. వేలం పాటలో దక్కించుకున్న లడ్డు ను నగరపాలక సంస్థ మేయర్ డాక్టర్ శిరీష, కమిషనర్ ఎన్.మౌర్య లు సూపరింటెండెంట్ ఇంజినీర్ శ్యాంసుందర్ కు లడ్డు ను అందజేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ అమరయ్య, మునిసిపల్ ఇంజినీర్లు తులసి కుమార్, గోమతి, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్, రెవెన్యూ ఆఫీసర్లు సేతుమాధవ్, రవి, ఏసిపి మూర్తి, మధు, తదితరులు పాల్గొన్నారు.

లబ్ధిదారులకు స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ

విశాలాంధ్ర-రామకుప్పం: మండల పరిధిలోని ప్రభుత్వ చౌక దుకాణాల వద్ద స్మార్ట్ రేషన్ కార్డులను తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు ఆనంద రెడ్డి మరియు మాజీ మండల అధ్యక్షులు ఆంజనేయ రెడ్డి తదితరులు ఆదివారం మండల కేంద్రంలోని లబ్ధిదారులకు అదేవిధంగా మండల పరిధిలోని ఎస్ గొల్లపల్లి తదితర గ్రామాల్లో లో రెస్కో వైస్ చైర్మన్ విశ్వనాథ్, పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన స్మార్ట్ రేషన్ కార్డులను లబ్ధిదారులు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా రానున్న రోజుల్లో క్యూఆర్ కోడ్ స్కానింగ్ తో నిత్యవసర సరుకులు పంపిణీ చేయనున్నట్లు అదే విధంగా చౌక దుకాణాల్లో వృద్ధులకు వేలిముద్రలు రాకపోయినా క్యూఆర్ కోడ్ ద్వారా రేషన్ సరుకులు పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. నూతన టెక్నాలజీని ఉపయోగించుకుని రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఇటువంటి కార్యక్రమాలను శ్రీకారం చుట్టారని పేర్కొన్నారు. కార్యక్రమంలో సీతాపతి, రామ్మూర్తి, గంట్లప్ప గౌడు, సురేష్, శంకరప్ప, నియాజ్, బాలు, సుబ్రి, మరియు రేషన్ షాపు డీలర్లు బాబు, రామకృష్ణప్ప, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

హంద్రీనీవా కాలవలో పడి యువకుడి మృతి

విశాలాంధ్ర-బైరెడ్డిపల్లి: బైరెడ్డిపల్లి మండలం గడ్డిండ్లు గ్రామానికి చెందిన బుజ్జన్న కుమారుడు చంద్రశేఖర్ (27) హంద్రీనీవా కాలువలో పడి మృతి చెందడం జరిగినది. స్నేహితులతో హంద్రీనీవా కాలువలో స్నానం చేయడానికి వెళ్లిన చంద్రశేఖర్ నీటి వేగం ఎక్కువగా ఉండటంతో ప్రమాదకరమైన మలుపులో ఊపిరాడక మరణించినట్లు బంధువులు తెలియజేశారు. గతంలో ఇతను వాలంటీర్గా పనిచేసినట్లు తెలుస్తున్నది. వివరాలు తెలియాల్సి ఉన్నది.

తిరుప్పావై ఉపన్యాసాల నిర్వహణకు దరఖాస్తుల ఆహ్వానం

విశాలాంధ్ర-తిరుపతి: ధనుర్మాసంలో 2025 డిసెంబరు 16 నుంచి 2026 జనవరి 14వ తేదీ వరకు దేశంలోని వివిధ ప్రాంతాల్లో తిరుప్పావై ఉపన్యాసాలు చేసేందుకు సమర్థులైన శ్రీవైష్ణవ సిద్ధాంతం తెలిసిన పండితుల నుంచి దరఖాస్తులు, అంగీకార పత్రాలను టిటిడి ఆహ్వానిస్తోంది. టిటిడి ఆళ్వార్ దివ్య ప్రబంధ ప్రాజెక్టు ఆధ్వర్యంలో ప్రతి ఏటా ధనుర్మాసంలో దేశంలోని వివిధ ప్రాంతాల్లో తిరుప్పావై ఉపన్యాసాలు నిర్వహిస్తున్న విషయం తెలిసిందే. ఇందులో భాగంగా అర్హులైనవారు ఈ ఏడాది సెప్టెంబరు 1 నుండి 30వ తేదీ సాయంత్రం 5 గంటలలోపు "ప్రత్యేకాధికారి, ఆళ్వార్ దివ్యప్రబంధ ప్రాజెక్టు, శ్వేత భవనం, టిటిడి, తిరుపతి" అనే చిరునామాకు దరఖాస్తులు, అంగీకార పత్రాలు పంపాల్సి ఉంటుంది. అంగీకార పత్రాలు ఇచ్చే పండితుల పట్టికతోపాటు, షరతులు, దరఖాస్తులను www.tirumala.org వెబ్‌సైట్ నుంచి పొందొచ్చు.

భగవంతుని అనుగ్రహం పొందడానికి భక్తి ఒక్కటే మార్గం :మేడసాని మోహన్

విశాలాంధ్ర-తిరుపతి: భగవంతుని అనుగ్రహం పొందడానికి భక్తి ఒక్కటే మార్గమని మేడసాని మోహన్ తెలిపారు. తిరుపతి మహతి ఆడిటోరియంలో శ్రీమద్ అజ్జాడ ఆదిభట్ల నారాయణదాసు 160వ జయంతి వేడుకలు సందర్భంగా ఆదివారం పలువురు వక్తలు మాట్లాడారు. ఈ సందర్భంగా మేడసాని మోహన్ మాట్లాడుతూ, భగవంతుని నమ్మి చెడిపోయిన వారు లేరని అన్నారు. హరి అంటే చేసిన పాపాలు పటాపంచలు అవుతాయన్నారు. భక్తులలో ప్రథమ స్థానంలో ప్రహ్లాదుడు ఉన్నారన్నారు. ముందుగా హరికథ ప్రాశస్త్యం మీద వక్తలు మాట్లాడారు. డిపిపి కళాకారులు ఆదిపట్ల నారాయణ దాసు కీర్తనలపై గోష్ఠి గానం చేశారు. హరికథ ధర్మ ప్రచారం మీద డా. వై. వేంకటేశ్వర్లు భాగవతులు ఉపన్యసించారు. హరికథ పితామహులు శ్రీమద్ అజ్జాడ ఆదిభట్ల నారాయణదాసు గారి జీవిత విశేషాలు మీద పి.వరలక్ష్మీ భాగవతారిణి ఉపన్యసించారు. డా. ఎం. డాక్టర్ ఎంవీ సింహాచల శాస్త్రి భాగవతులు గారు హరికథ గానం భక్త మార్కండేయ మీద మాట్లాడారు. పరాయితం నారాయణాచార్య భాగవతులు హరికథ గానం - భక్త శబరి అనే అంశంపై ప్రసంగించారు. తదుపరి సాయంత్రం హిందూ ధర్మ ప్రచార పరిషత్తు కథకులు ఎం. రాముడు భాగవతులు హరికథ గానం పార్వతి కళ్యాణం అనే అంశం మీద మాట్లాడగా, డా.వై. వెంకటేశ్వర్లు బాగోదులు వారు హరికథ గానం - గజేంద్రమోక్షం అనే అంశం మీద మాట్లాడారు. హిందూ ధర్మ ప్రచార పరిషత్ నిర్వహించిన ఈ కార్యక్రమానికి వ్యాఖ్యాతగా డాక్టర్ వి. విజయకుమారి భగవతారని వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో హిందూ ధర్మ ప్రచార పరిషత్ కార్యదర్శి శ్రీరామ్ రఘునాథ్, డిప్యూటీ సెక్రటరీ రామగోపాల్, ఏఈవో సి.హెచ్. సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

తడలో ఘనంగా వినాయక నిమజ్జనం

విశాలాంధ్ర-తడ: మండలంలోని తడ పంచాయతి లోని ఎస్సీ కాలనీ ఎస్టీ కాలనీ హైస్కూలు సమీపంలో వెలసిన వినాయక విగ్రహాలకు ఆది వారం భక్తిశ్రద్ధలతో పూజ లు నిర్వహించి నిమజ్జనం చేశారు. వినాయక చవితి సందర్భంగా 5 రోజులపాటు వినాయక విగ్రహాలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలను అందజేశారు. ఈ సందర్భంగా మండపాల వద్ద అన్నదాన కార్యక్రమాలు చేపట్టారు. ఆదివారం సాయంత్రం వినాయక విగ్రహాలను ఊరేగింపుగా బాణాసంచా కాలుస్తూ, మంగళ వాయిద్యాలు నడుమ యువతి యువతుల కేరింతల మధ్య అంగరంగ వైభవంగా వినాయక విగ్రహాలను పులికాట్ సరస్సులో నిమజ్జనం చేసారు.

రాయల చెరువులో వైభవంగా వినాయక నిమజ్జనం

- అనుపల్లెలో కోలాహలంగా ఉట్లోత్సవం

విశాలాంధ్ర-రామచంద్రాపురం: మండలంలో వినాయక చవితి వేడుకలు ముగింపు సందర్భంగా వినాయక విగ్రహాల నిమజ్జనం కార్యక్రమాలు వైభవంగా జరిగాయి. ఆదివారం రాయలచెరువు, బాదురు చెరువు, అనుపల్లి చెరువులలో వినాయక విగ్రహాల నిమజ్జన కార్యక్రమం కోలాహలంగా జరిగింది. వినాయక చవితి వేడుకలు ప్రారంభమై ఐదు రోజులు అవుతున్న సందర్భంగా గణపయ్య విగ్రహాలను మండపాల నుండి వాహనాలలో తీసుకుని డప్పులు కేరింతల కొడుతూ యువత, గ్రామల ప్రజలు ఊరేగింపుగా తీసుకెళ్లి చెరువుల వద్ద బొజ్జ గణపయ్య ఉత్సవ విగ్రహాలకు ధూప దీప నైవేద్యాలు సమర్పించి నీటిలో నిమజ్జనం చేశారు. ఈ క్రమంలోనే అనుపల్లె గ్రామంలో యువత ఉట్టు కొట్టే కార్యక్రమం (ఉట్లోత్సవం) కోలాహలంగా నిర్వహించారు. వినాయక నిమజ్జన కేంద్రాల వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా స్థానిక ఎస్సై మురళీమోహన్ తన పోలీస్ సిబ్బందితో గట్టి పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు.

శ్రీ శక్తి పీఠంలో

ఘనంగా శ్రీ రాధాదేవి జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర-రామచంద్రాపురం: మండలంలోని రాయలచెరువు సమీపంలో గల శ్రీ శక్తి పీఠంలో ఆదివారం శ్రీ రాధాష్టమి వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి. ఈ సందర్భంగా ఆలయ ప్రాంగణంలో శ్రీ రాధా దేవి ధ్యానం, శ్రీ రాధా దేవికి సహస్ర పద్మ పుష్పార్చన, బృందావన మృత్తికా పూజ నిర్వహించారు. ఈ క్రమంలోనే శ్రీ శక్తి గణపతికి విశేష ద్రవ్యములతో, పంచామృత అభిషేకం, ప్రత్యేక పూజలు నిర్వహించి, 11,116 మోదకములతో శ్రీ హరిద్రా గణపతి హోమము చేపట్టారు. ఈ నేపథ్యంలోనే మాతాజీ రమ్యానంద భారతీ స్వామి సన్యాస స్వీకార దినోత్సవ సందర్భంగా శ్రీ శక్తిపీఠం వ్యవస్థాపకులు, కుర్తాళం పీఠాధిపతి శ్రీ సిద్ధేశ్వరానంద భారతీ స్వామికి 500 కిలోల పుష్పాలతో మహా పుష్పాభిషేకంతో పాటు గురుపాదపూజ చేశారు. శ్రీ భువనేశ్వరీ దేవి జయంతి, మాస రాజశ్యామలాష్టమి పురస్కరించుకుని శ్రీ మాతంగి దేవికి, శ్రీ భువనేశ్వరి దేవికి పంచామృత అభిషేకం, ప్రత్యేక పూజ, మంత్ర హోమాలు జరిపారు.

సెప్టెంబరు నెలలో తిరుచానూరు

శ్రీపద్మావతీ అమ్మవారి ఆలయంలో విశేష ఉత్సవాలు

విశాలాంధ్ర-తిరుపతి: సెప్టెంబరు 2న శ్రీపద్మావతీ అమ్మవారి ఆలయంలో కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం, సెప్టెంబరు 4న శ్రీపద్మావతీ అమ్మవారి పవిత్రోత్సవాలకు అంకురార్పణ, సెప్టెంబరు 5 నుండి 7వ తేదీ వరకు పవిత్రోత్సవాలు, సెప్టెంబరు 7న చంద్రగ్రహణం సందర్భంగా మధ్యాహ్నం 2.15 గంటలకు ఆలయం మూత.సెప్టెంబరు 12, 19, 26వ తేదీలలో శుక్రవారం సందర్భంగా సాయంత్రం 6 గంటలకు తిరుచ్చిపై అమ్మవారు ఆలయ నాలుగు మాడ వీధులలో విహరించి భక్తులకు దర్శనమి వ్వనున్నారు. శ్రీ సుందరరాజ స్వామి ఆలయంలో సెప్టెంబరు 9న ఉత్తరా భాద్ర నక్షత్రం సందర్భంగా సాయంత్రం 6 గంటలకు స్వామివారు తిరుచ్చిపై ఆలయ నాలుగు మాడ వీధులలో విహరించి అనుగ్రహించనున్నారు. శ్రీ బలరామ కృష్ణ స్వామి వారి ఆలయంలో సెప్టెంబరు 14న రోహిణి నక్షత్రం సందర్భంగా రాత్రి 7 గంటలకు పెద్దశేష వాహనంపై స్వామివారు కటాక్షించనున్నారు. శ్రీ సూర్యనారాయణ స్వామి ఆలయంలో సెప్టెంబరు 23న హస్త నక్షత్రం సందర్భంగా సాయంత్రం 5 గంటలకు స్వామివారు తిరుచ్చిపై భక్తులకు దర్శనమివ్వనున్నారు. తిరుచానూరు శ్రీనివాస ఆలయంలో సెప్టెంబరు 6, 13, 20 27వ తేదీలలో శనివారం ఉదయం 8 గంటలకు వేంకటేశ్వరస్వామివారి మూలవర్లకు అభిషేకం జరగనుందని అధికారులు తెలిపారు.

చీఫ్ జనరల్ మేనేజర్ల సేవలు అమూల్యం

పదవీ విరమణ సన్మాన సభలో ఏపిఎస్పిడిసిఎల్ సిఎండి కె.సంతోష రావు

విశాలాంధ్ర-తిరుపతి: ఆంధ్రప్రదేశ్ దక్షిణ ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ (ఏపీఎస్పీడీసీఎల్) పరిధిలో వినియోగదారులకు మెరుగైన సేవలందిస్తూ పదవీ విరమణ పొందుతున్న చీఫ్ జనరల్ మేనేజర్లు డిఎన్ వరకుమార్, కెఆర్ఎస్ ధర్మజ్ఞాని, జనరల్ మేనేజర్ పి.మురళి సేవలు ఎనలేనివని ఏపీఎస్పీడీసీఎల్ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ కె.సంతోష రావు పేర్కొన్నారు. ఏపీఎస్పీడీసీఎల్ కార్పొరేట్ కార్యాలయంలో పదవీ విరమణ సన్మాన కార్యక్రమాన్ని ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సిఎండి కె.సంతోష రావు మాట్లాడుతూ ఏపీఎస్పీడీసీఎల్ లో వివిధ హోదాల్లో వారు వినియోగదారులకు అందించిన సేవలను కొనియాడారు. సత్యవేడు నియోజకవర్గ శాసనసభ్యులు కె.ఆదిమూలం, ఏపీఎస్పీడీసీఎల్ మాజీ సీఎండి కలాల రంగనాథం, డైరెక్టర్లు కే. గురవయ్య, పి. అయూబ్ ఖాన్ తదితరులు మాట్లాడుతూ వినియోగదారులకు మెరుగైన సేవలందిస్తూ సంస్థ అభివృద్ధికి వారు తమ వంతు సహకారాన్ని అందించారని కొనియాడారు. అనంతరం పదవీ విరమణ పొందిన అధికారులు మాట్లాడుతూ ఏపీఎస్పీడీసీఎల్‌లో వివిధ హోదాల్లో విధుల నిర్వహణలో తమకు సహకరించిన అధికారులు, సిబ్బందికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భం గా వారిని సంస్థ అధికారులు, సిబ్బంది పుష్పగుచ్ఛాలు, దుశ్శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో చీఫ్ జనరల్ మేనేజర్లు జె. రమణా దేవి, పిహెచ్ జానకిరామ్, కె. రామ్మోహన్ రావు, మాజీ సీజీఎం ఫైనాన్స్ వై. లక్ష్మీ నరసయ్య, చీఫ్ విజిలెన్స్ ఆఫీసర్ కె.జనార్దన్ నాయుడు, ఏపిఎస్పి రవి మనోహరాచారి, జనరల్ మేనేజర్లు ఎం.కృష్ణా రెడ్డి, శ్రీనివాస రావు, రామచంద్ర రావు, రమేష్, సురేంద్ర రావు, మురళీ కుమార్, ప్రసాద్, వెంకటరాజు, సూపరింటెండింగ్ ఇంజనీర్లు రమణ, విజయన్, సురేంద్ర నాయుడు, ఇస్మాయిల్ అహ్మద్, శేషాద్రి శేఖర్, తదితరులు పాల్గొన్నారు.

వ్యవసాయ కూలీ ఇంట సరస్వతీ పుత్రుడు

డిఎస్సీలో ఉమ్మడి చిత్తూరు జిల్లాలో 8వ ర్యాంకు

విశాలాంధ్ర-చంద్రగిరి: వ్యవసాయ కూలీ ఇంట సరస్వతీ పుత్రుడు జన్మించాడని మిట్టూరు యాగవేంద్ర (39) కు సర్వత్రా అభినందనలు వెల్లువెత్తుతున్నాయి. చంద్రగిరి మండలం, దోర్నకంబాలకు చెందిన మిట్టూరు రుక్మిణమ్మ, మిట్టూరు రాజగోపాల్ రెడ్డి దంపతుల కుమారుడు మిట్టూరు యాగవేంద్ర మొదటి నుండి విద్యలో ఉత్తమ ఫలితాలను సాధిస్తూ ఉపాధ్యాయులు, అధ్యాపకులచే అభినందనలు అందుకున్నాడు. తండ్రి వ్యవసాయ కూలీ పనులు చేస్తూనే తమ ఇద్దరు కుమార్తెలకు, ఒక కుమారుడికి వివాహం చేశారు. యాగవేంద్ర తన భార్య ఇద్దరు పిల్లలను పోషించుకునేందుకు తిరుపతిలో హోటల్స్ పనిచేసుకుంటూనే 2022లో టెట్ పూర్తి చేశాడు. ప్రస్తుత డిఎస్సీ ఫలితాలలో ఉమ్మడి చిత్తూరు జిల్లాలో 80.90 (81 మార్కులు) మార్కులతో జిల్లాలో 8వ ర్యాంకు సాధించాడు. సహజంగానే నిరుపేద కుటుంబంలో జన్మించడంతో తనకున్న ఆర్థిక ఇబ్బందులు, కష్టనష్టాలను అధిగమించి అగ్రవర్ణంలో జన్మించినప్పటికీ పట్టుదలతో లక్ష్యసాధనకు కృషి చేసి, చివరికి ఫలితాన్ని అందిపుచ్చుకున్నాడు. దీంతో వ్యవసాయ కూలీ ఇంట సరస్వతీ పుత్రుడు గ్రామస్థులు ప్రశంసిస్తున్నారు.

జాతీయస్థాయి కరాటే పోటీల్లో లక్షికకు గోల్డ్ మెడల్

విశాలాంధ్ర-సత్యవేడు: హర్యానాలోని కురుక్షేత్ర యూనివర్సిటీ ప్రాంగణంలో జరిగిన జాతీయస్థాయి కరాటే పోటీల్లో సత్యవేడు పట్టణంలోని మాస్టర్ స్కూల్ విద్యార్థి జిబి లక్షిక గోల్డ్ మెడల్ సాధించి ప్రథమ స్థానంలో నిలిచింది. ఆగస్టు 25వ తేదీ నుంచి 27 వరకు జాతీయ స్థాయి కరాటే పోటీలు హర్యానా రాష్ట్రంలో జరిగింది. ఈ నేపథ్యంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుంచి 60 మంది కరాటే క్రీడాకారులు జాతీయస్థాయి పోటీలలో పాల్గొన్నారు. ఈ క్రమంలో మాస్టర్ స్కూల్ విద్యార్థి జిబి లక్షిక అండర్ 8-9 ఇయర్స్ విభాగంలో మొదటి స్థానంలో విజేతగా నిలిచి గోల్డ్ మెడల్ సాధించింది. అలాగే సత్యవేడు పట్టణంలోని దలవాయి అగ్రహారం ప్రభుత్వ పాఠశాలలో చదువుకుంటున్న విద్యార్థి ఎస్ ప్రియ అదే కేటగిరిలో బ్రౌన్ మెడల్ సాధించింది. మెడల్ సాధించిన విద్యార్థులు లక్షిక, ప్రియ తదితరులకు హర్యానా రాష్ట్ర క్రీడా శాఖ మంత్రి గురు గౌతమ్ క్షేత్రం మీదుగా ఆగస్టు 27వ తేదీన మెడల్స్ ప్రదానం చేశారు. జాతీయస్థాయి కరాటే పోటీల్లో ఆంధ్రప్రదేశ్ నుంచి 60 మంది పాల్గొనగా వివిధ విభాగాల్లో 14 మంది విజయం సాధించారు. కాగా జాతీయస్థాయి పోటీల్లో పాల్గొన్న క్రీడాకారులందరూ జిల్లా, రాష్ట్రస్థాయి కరాటే పోటీల్లో వారి సత్తాను చాటుకుని జాతీయస్థాయికు ఎంపికయ్యారు. కాగా గోల్డ్ మెడల్ సాధించిన విద్యార్థి లక్షికకు గత ఆరేళ్లుగా స్థానిక కరాటే మాస్టర్ భువనేశ్వర్ శిక్షణ ఇచ్చారు. ఇదే తరహాలో బ్రౌన్ మెడల్ సాధించిన విద్యార్థి ప్రియకు గత మూడేళ్లుగా శిక్షణ ఇస్తున్నారు. అయితే ప్రస్తుతం మాస్టర్ స్కూల్లో రెండవ తరగతి చదువుతూ జాతీయస్థాయి కరాటే పోటీల్లో గోల్డ్ మెడల్ సాధించిన విద్యాధి లక్షికను ఈ సందర్భంగా స్కూల్ యాజమాన్యం అభినందించింది. తమ పాఠశాలలో చదువుకుంటున్న విద్యార్థి లక్షిక చిచ్చరపిడుగై కరాటే పోటీల్లో మొదటి స్థానంలో నిలవడం ఆనందంగా ఉందంటూ మాస్టర్ స్కూలు అధినేతలు చంద్రశేఖర్ రెడ్డి, శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు.

కలశాభిషేకంలో పాల్గొన్న ఎమ్మెల్యే మురళీమోహన్

విశాలాంధ్ర-పూతలపట్టు: కాణిపాకం శ్రీ వరసిద్ధి వినాయక స్వామి వారి బ్రహ్మోత్సవాలు వైభవంగా కొనసాగుతున్నాయి. ఈ బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఐదవ రోజు సిద్ది, బుద్ది సమేత వరసిద్ది వినాయక స్వామి వారు మాడవీధుల్లో బంగారు చిన్న శేషవాహనంపై విహరిస్తూ భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు. ఈ సందర్భంగా వేలాది మంది భక్తులు కలశాలను తీసుకెళ్లి ఊరేగింపులో పాల్గొన్నారు. తరువాత ఆలయంలో కళ్యాణ వేదిక వద్ద. నిర్వహించిన క్షీర కలశాభిషేకంలో పూతలపట్టు శాసనసభ్యులు డాక్టర్ కలికిరి మురళీమోహన్ పాల్గొన్నారు. అంతకుముందు క్షీర కలశంతో ప్రధాన ఆలయం వద్దకు చేరుకున్న తర్వాత ఎమ్మెల్యే మురళీమోహన్‌కి ఆలయ ఈవో పెంచల కిషోర్ సమక్షంలో పండితులు కలశాలను స్వీకరించి కళ్యాణ వేదిక వద్ద సిద్ది, బుద్ది సమేత వరసిద్ది వినాయక స్వామి వారికి శాస్త్రోక్తంగా తేనే, నెయ్యి, పాలు, పెరుగు మరియు సుగంధ ద్రవ్య పరిమళాలతో ప్రత్యేక అభిషేకాలు నిర్వహించారు. అనంతరం షోడశోపచార పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాణిపాకం దేవస్థానం ఈవో పెంచల కిషోర్ మరియు పూతలపట్టు నియోజకవర్గం ప్రజాప్రతినిధులు, స్థానిక నాయకులు, ఆలయ అధికారులు, ఉభయ దారులు, భక్తులు పాల్గొన్నారు.

ఆకట్టుకున్న నాట్య ప్రదర్శనలు

విశాలాంధ్ర-తిరుపతి కలెక్టరేట్: తిరుచానూరు శిల్పారామంలో వారాంతరపు సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా ఆదివారం సాయంత్రం చెన్నై అంబత్తూరుకు చెందిన శివశక్తి కళా నాట్యాలయ విద్యార్థులు భరతనాట్య ప్రదర్శనలు సందర్శకులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. గురువు ఎ.మధుమిత మార్గదర్శకత్వంలో బొమ్మ బొమ్మ, గణేశ కవుతువం, నటేశ కవుతువం, అంబ శాంబవి, ఆనంద తాండవం, శ్రీచక్రరాజా, దశావతారం, అష్టలక్ష్మీ స్తోత్రం, ఆండాళ్ కవుతువం, సరసిజాక్షులు కృష్ణ శబ్దం తదితర నృత్యాలు ప్రేక్షకులను విశేషంగా అలరించాయి. కేశికా రామ్, ఎన్.డి. జనని, ధనుశ్రీ, లక్షిత, లావణ్య, సాయి సౌందర్య, అనియా, తియాశ్రీ, జెషికా, ధబుష్క, యాజిని, యాల్విజ్జి, శివరంజిని, మహాలక్ష్మి, నక్షత్ర, అథన్య, సాయి శృతి, హర్షిక తదితర చిన్నారులు ఆకట్టుకునే ప్రదర్శనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎ. మధుమిత స్వయంగా నృత్యం చేసి ప్రేక్షకులను మంత్రముగ్దులను చేశారు. అనంతరం చిన్నారులకు శిల్పారామం పరిపాలన అధికారి (ఏఓ) సూర్యతేజ, రాధాకృష్ణ కళాకారులకు జ్ఞాపికలను అందజేసి అభినందించారు.

టీటీడీకి భారీ విరాళాలు

విశాలాంధ్ర-తిరుమల కల్చరల్: హైదరాబాద్ కు చెందిన ఆర్.ఎస్.బి రీటైల్ ఇండియా లిమిటెడ్ సంస్థ ఆదివారం టీటీడీ బర్డ్ ట్రస్టుకు రూ.2,92,91,840 (రూ.2.93 కోట్లు) ను విరాళంగా అందించింది. అదేవిధంగా ఆర్.ఎస్.బ్రదర్స్ జ్యూవెలరీస్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ టీటీడీ బర్డ్ ట్రస్ట్ కు రూ.1.10 కోట్లు విరాళంగా అందించింది. ఈ మేరకు ఆ సంస్థల ఎండీలు పొట్టి వెంకటేశ్వర్లు, సిర్న రాజమౌళి, టి.ప్రసాదరావు, పొట్టి మాలతి లక్ష్మీ కుమారిలు శ్రీవారి ఆలయంలోని రంగనాయకులు మండపంలో టీటీడీ చైర్మన్ బీ.ఆర్.నాయుడు, అదనపు ఈవో సి.హెచ్.వెంకయ్య చౌదరిలకు విరాళం డీడీలను అందజేశారు. కాగా నర్సారావు పేటకు చెందిన జె.రామాంజనేయులు శ్రీవేంకటేశ్వర అన్న ప్రసాదం ట్రస్టుకు రూ.10 లక్షలు విరాళంగా అందించారు.

విశాలాంధ్ర విలేకరులు కావలెను
విశాలాంధ్ర తిరుపతి, చిత్తూరు జిల్లాలో దిగువ పేర్కొన్న మండలాలలో పనిచేయుటకు విలేకరులు కావలెను.
ఇంటర్మీడియట్ చదివి, తెలుగు భాషా పరిజ్ఞానం కలిగిన వ్యక్తులు అర్హులు.
పనిచేయవలసిన మండలాలు:
తిరుపతి, వడమాలపేట, నగరి, నారాయణవనం, నాగలాపురం, వరదయ్యపాలెం, వాకాడు, చిట్టమూరు, పెళ్ళకూరు, డక్కిలి, వెంకటగిరి రూరల్, ఎర్రవారిపాలెం, ఏర్పేడు, తవణంపల్లి, యాదమరి, శాంతిపురం, గుడిపల్లి.
వివరాలకు: 9490952134